# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 97 పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం- 09 - ఏప్రిల్ - 2025


### తెలుగు రాష్ట్రాల్లో ఆ ఘనత సాధించింది

## టీడీపీ, బీఆర్ఎస్ పార్టీలే

- తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ, బీఆర్ఎస్ లు మాత్రమే 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నాయన్న కేటీఆర్
- అందుకే బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించుకుంటున్నామ ని వెల్లడి
- కేసీఆర్ ను కేసుల్లో ఇరికించడం గురించే రేవంత్ ఆలోచిస్తున్నారని మండిపాటు



2 తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ తర్వాత అతి పెద్ద పార్టీ బీఆర్ఎస్ అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నది టీడీపీ, బీఆర్ఎస్ లే అని చెప్పారు. అందుకే బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు వరంగల్ లో జరగనున్నాయి. దీనికి సంబంధించిన ఏర్పాట్లు వేగంగా జరుగు తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. వరంగల్ ఎల్కతుర్తిలో 1,200 ఎకరాల్లో పార్కింగ్ తో పాటు బహిరంగసభకు ఏర్పాట్లు జరుగుతున్నాయని

### రాష్ట్రంలో అనుముల ఇంటెలిజెన్స్

## విధ్వంసం సృష్టిస్తోందన్న కవిత

- కాంగ్రెస్ నేతల్లా మేం ఢిల్లీలో దొంగ దీక్షలు చేయబోమన్న కవిత
- ఢిల్లీలో దీక్ష చేస్తే కేంద్రానికి అర్థమయ్యే భాషలో మాట్లాడాలని వ్యాఖ్య
- ఏప్రిల్ 11న పూలే విగ్రహంపై ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.
- ప్రజలను మోసం చేయడమే అనుముల ఇంటెలిజెన్స్ పని అని విమర్శించారు.



హైదరాబాద్ : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో ప్రమాదమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నారని, వాస్తవానికి అనుముల ఇంటెలిజెన్స్ (ఏఐ)తోనే ప్రమాదమని బీఆర్ఎస్ శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటు కోసం కవిత మంగళవారం ఇందిరాపార్కు వద్ద నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మిగతా..2లో

### ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే

## బీఆర్ఎస్‌కు 100 సీట్లు



- బీఆర్?ఎస్? నేతలతో సమావేశమైన కేసీఆర్?
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే బీఆర్?ఎస్?కు 100 సీట్లు ఖాయమన్న కేసీఆర్?
- ఉమ్మడి కరీంనగర్?, ఆదిలాబాద్? నేతలతో సమావేశం

### పవన్‌కు ప్రధాని మోదీ ఫోన్

## కుమారుడి ఆరోగ్యంపై ఆరా

- సింగ్‌పూర్‌లో అగ్నిప్రమాదం - పవన్ కుమారుడికి గాయాలు
- చంద్రబాబు ఆరా: పవన్? కుమారుడి ఆరోగ్య పరిస్థితి సీఎం చంద్రబాబు ఆరా
- గిరిజనులకు ఇచ్చిన హామీ మేరకు ఇవాళ అరకులోని కురిడిని సందర్శించి అక్కడి గ్రామస్థుల సమస్యలను తెలుసుకున్నారు.




ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్? డిప్యూటీ సీఎం పవన్?కల్యాణ్?కు ప్రధాని మోదీ ఫోన్? చేశారు. పవన్? కుమారుడు మార్క్‌శంకర్ ఆరోగ్యంపై ఆరా తీశారు. మార్క్ శంకర్? త్వరగా కోలుకోవాలని ప్రధాని ఆకాంక్షించారు. సింగపూర్?లో జరిగిన అగ్నిప్రమాదంలో పవన్? కుమారుడు గాయపడ్డారు.

### పోలీసులను

## బట్టలూడదీసి కొడతాం



- రాప్తాడు నియోజకవర్గ పర్యటనలో జగన్ తీవ్ర వ్యాఖ్యలు
- పోలీసుల యూనిఫామ్ ఊడదీసి ఉద్యోగాలు లేకుండా చేస్తామని వార్నింగ్
- చంద్రబాబు నియంతలా వ్యవహరిస్తున్నారని మండిపాటు

### దేవుడు ఏదో కారణం వల్లే

## నన్ను ఇంకా బతికించాడు

- తమవారిని లక్ష్యంగా చేసుకున్న వారికి తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుందని హెచ్చరిక
- మహమ్మద్ యూనస్‌కు ప్రజలంటే ప్రేమ లేదని విమర్శ
- అధిక వడ్డీకి రుణాలిచ్చి విలాసవంతమైన జీవితాన్ని గడిపి వచ్చారని విమర్శ



### కురిడి గ్రామాన్ని మోడల్ పర్యాటక

## కేంద్రంగా తీర్చిదిద్దుతాం: పవన్



- అల్లూరి జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటన
- కురిడి గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పవన్
- కురిడి గ్రామాన్ని మోడల్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని
- గ్రామ దేవతల ఆలయాలను అభివృద్ధి చేసి స్థానికులకు ఉపాధి కల్పిస్తాం.

### అమరావతిలో చంద్రబాబు ఇంటి నిర్మాణానికి

## శంకుస్థాపన

- బుధవారం ఉదయం సీఎం కుటుంబసభ్యుల భూమి పూజ
- వెలగపూడి సచివాలయం వెనక 9 రహదారి పక్కనే ఇంటి నిర్మాణం
- చంద్రబాబు ఇంటి నిర్మాణంతో అమరావతికి ఒక భరోసా
- బుధవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి గృహ నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు
- రాజధాని ప్రాంతంలో సీఎం చంద్రబాబు నివాసం ఏర్పాటు చేసుకోవడం పట్ల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది.




- అమరావతిని దేశంలోనే అగ్రగామి రాజధానిగా తీర్చిదిద్దేందుకు కృతనిశ్చయంతో ఉన్నారు.

అమరావతి : ఏపీ రాజధాని అమరావతిలో

### వాట్సాప్ గవర్నెన్స్ పై

## అవగాహన కార్యక్రమం

- ఇంటింటికీ మన మిత్ర
- ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించనున్న సచివాలయ సిబ్బంది
- పర్యవేక్షణ బాధ్యతలు జిల్లా కలెక్టర్లకు అప్పగింత





## రూ.33లక్షల కోట్ల రుణాలు ఇచ్చాం

### ముద్ర యోజన కింద 33 లక్షల కోట్ల రూపాయలకుపైగా రుణాలు

### వ్యాపార నైపుణ్యాలను ప్రదర్శించడానికి వీలు ఏర్పడిందన్న మోదీ

ఢిల్లీ : దేశవ్యాప్తంగా 33 లక్షల కోట్ల రూపాయలకుపైగా రుణాలు ముద్ర యోజన కింద ఇచ్చినట్లు ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఎలాంటి సెక్యూరిటీ సమర్పించకుండానే రుణాలు ఇచ్చామని చెప్పారు.

## పవన్‌కు ప్రధాని మోదీ ఫోన్
## - కుమారుడి ఆరోగ్యంపై ఆరా

ఈ వార్తను అల్లూరి జిల్లా పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు అధికారులు తెలియజేశారు. తన పర్యటన నిలిపివేసి వెంటనే సింగపూర్ వెళ్లాలని నేతలు, అధికారులు సూచించారు. అయితే ఇచ్చిన మాట ప్రకారం గిరిజనులను కలిసిన తర్వాతే సింగపూర్ వెళ్తానని పవన్ స్పష్టం చేశారు. గిరిజనులకు ఇచ్చిన హామీ మేరకు ఇవాళ అరకులోని కురిడిని సందర్శించి అక్కడి గ్రామస్థుల సమస్యలను తెలుసుకున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మన్యం పర్యటన ముగిసిన తర్వాత పవన్‌కల్యాణ్ విశాఖ చేరుకున్నారు. అక్కడినుంచి హైదరాబాద్? చేరుకుని అటునుంచి సింగపూర్? వెళ్లనున్నారు. కాళ్లు, చేతులకు గాయాలు : సింగపూర్‌లోని స్కూల్లో జరిగిన అగ్నిప్రమాదంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ గాయపడ్డాడు. మంటలు చెలరేగడంతో మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. చంద్రబాబు ఆరా: పవన్? కుమారుడి ఆరోగ్య పరిస్థితి సీఎం చంద్రబాబు ఆరా తీశారు. ప్రమాద విషయం తనను బాధించిందని తెలిపారు. మార్క్? శంకర్? త్వరగా కోలుకోవాలని చంద్రబాబు ఆకాంక్షించారు.

## వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కార్యక్రమం

అమరావతి : ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ విధానం అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ విధానాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ఈ నెల 15 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు అవగాహన కలిగించే కార్యక్రమం చేపట్టనున్నారు. గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి... వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ఎలా పొందాలనే విషయమై ప్రజలకు వివరించనున్నారు. వారు ప్రజల మొబైల్ ఫోన్ లో 955230009 నెంబరును 'మన మిత్ర' పేరిట సేవ్ చేయనున్నారు. 'మన మిత్ర' కార్యక్రమాన్ని పర్యవేక్షించే బాధ్యతను ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు అప్పగించింది. ప్రతి ఒక్కరూ వాట్సాప్ గవర్నెన్స్ ను ఉపయోగించుకునేలా చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వం 250కి పైగా సేవలు అందిస్తోంది. జూన్ నాటికి వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 500 రకాల సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆ తర్వాత ఆ సేవలను 1000కి పెంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

## రూ.33లక్షల కోట్ల రుణాలు ఇచ్చాం

పీఎం ముద్ర యోజన 10వ వార్షికోత్సవం సందర్భంగా లబ్ధిదారులతో తన నివాసంలో సమావేశమైన మోదీ, ఆ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.

చెల్లించడంలోనూ మహిళలు ముందే!

ముద్ర యోజన అనేక మందిని ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ ప్రదాతలుగా మారేందుకు దోహదం చేసిందని ప్రధాని అన్నారు. ముద్రా లబ్ధిదారులలో సగం మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందినవారు ఉన్నారని, 70 శాతానికిపైగా మహిళలు ఉండటం చాలా సంతోషంగా ఉందని మోదీ పేర్కొన్నారు. మహిళలు ఎక్కువ రుణాల పొందడమే కాకుండావాటిని తిరిగి చెల్లించడంలోనూ ముందున్నారని ప్రధాని కొనియాడారు. ఈ పథకాన్ని సమీక్షించి, మరింత మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. రాబోయేకాలంలో ప్రతి ఔత్సాహిక పారిశ్రామికవేత్తకు రుణ సదుపాయం కల్పించే బలమైన వ్యవస్థను ఏర్పాటు చేయడంపై. తమ ప్రభుత్వం దృష్టి సారిస్తుందని మోదీ వివరించారు.

ప్రపంచంలోనే ఏ దేశంలో కూడా!

“మీ నుంచి కోరుకునేది మీరు ఐదు, పది మందికి ఉద్యోగాలు ఇస్తున్నారు. ఆ ఐదు, పది మంది ముద్రా రుణాలు తీసుకుని వ్యాపారాలు చేసేలా ప్రేరణ ఇవ్వండి. వారిలో ధైర్యం నింపండి. వారిలో విశ్వాసం కలుగుతుంది. దేశంలో 52 కోట్ల రుణాలు మంజూరయ్యాయి. 52 కోట్ల మందికి కాదు. సురేష్ చెప్పాడు ముందు రెండున్నర లక్షలు తీసుకున్నాను. తర్వాత 9 లక్షల తీసుకున్నాను. అలా రెండు లోన్లు. 52 కోట్ల రుణాలు మంజూరు కావడం చాలా పెద్ద విషయం” అని మోదీ తెలిపారు, ప్రపంచంలోనే ఏ దేశంలో కూడా ఇలాంటి ఆలోచన సైతం చేసి ఉండరని అన్నారు. అందుకే దేశ యువత సిద్ధం కావాలని, కొంత వ్యాపారం చేయగలిగితే అప్పుడు చాలా ప్రయోజనం పొందుతారని తెలిపారు.

## పోలీసులను బట్టలూడదీసి కొడతాం

వైసీపీ అధినేత జగన్ ఈరోజు శ్రీసత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో పర్యటించారు. ఇటీవల హత్యకు గురైన వైసీపీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పోలీసులపై విరుచుకుపడ్డారు. బట్టలూడదీసి కొడతామని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత యూనిఫామ్ ఊడదీసి ఉద్యోగాలు లేకుండా చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీకి కొమ్ముకాస్తూ వైసీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. లింగమయ్య కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని జగన్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు దిగజారిపోయాయని... రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో టీడీపీకి భంగపాటు కలిగిందని... 50 చోట్ల ఎన్నికలు జరిగితే 39 స్థానాల్లో వైసీపీ గెలుపొందిందని చెప్పారు. టీడీపీకి బలం లేకపోయినా ఎన్నికల్లో నిలుస్తోందని విమర్శించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. సీఎంగా ఉన్నాననే అహంకారంతో చంద్రబాబు ఉన్నారని... నియంతలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై కుట్రపూరితంగా కేసులు పెట్టి వేధించారని జగన్ మండిపడ్డారు. పోసాని కృష్ణమురళిపై 18 అక్రమ కేసులు బనాయించి వేధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నందిగం సురేశ్ పై తప్పుడు కేసులు పెట్టి 145 రోజులు జైల్లో ఉంచారని అన్నారు. ఇవన్నీ ప్రభుత్వం, పోలీసులు కలిసి చేస్తున్న నేరాలేనని చెప్పారు.

## దేవుడు ఏదో కారణం వల్లే నన్ను ఇంకా బతికించాడు

దేవుడు తనను ఏదో ఒక కారణం చేత ఇంకా బతికించాడని, త్వరలోనే బంగ్లాదేశ్‌కు తిరిగి వస్తానని ఆ దేశ మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనా అన్నారు. ఆమె సోషల్ మీడియా వేదికగా అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా అవామీ లీగ్ సభ్యులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకున్నవారికి తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుందని ఆమె హెచ్చరించారు. తప్పకుండా న్యాయం జరుగుతుందన్న విశ్వాసంతో ఉండాలని అన్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్‌పై ఆమె తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆయనకు ప్రజలంటే ఏమాత్రం ప్రేమ లేదని అన్నారు. అధిక వడ్డీకి రుణాలు ఇచ్చి ఆయన విదేశాల్లో విలాసవంతమైన జీవితాన్ని గడిపారని ఆరోపించారు. ఆ సమయంలో ఆయన తీరును అర్థం చేసుకోలేకపోయామని తెలిపారు. అతడికి బంగ్లాదేశ్ ఎంతో చేసిందని అన్నారు. యూనస్ వల్ల దేశానికి, ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని విమర్శించారు. ఆయన సారథ్యంలో బంగ్లాదేశ్ ఉగ్రవాద దేశంగా మారిందని విమర్శించారు. ప్రస్తుతం దేశంలో ఎన్నో అత్యాచారాలు, హత్యలు, దొంగతనాలు జరుగుతున్నాయని అన్నారు. మీడియాకు చెందిన వ్యక్తులను కూడా లక్ష్యంగా చేసుకుంటారనే భయంతో ఈ నేరాలు బయటకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి, బంగ్లాదేశ్ తొలి అధ్యక్షుడు సహా తన కుటుంబం మొత్తం హత్యలకు గురైందని ఆమె ఆక్రోశించారు. నా ద్వారా బంగ్లా ప్రజలకు మంచి చేయాలని ఆ భగవంతుడు కోరుకున్నాడేమోనని, అందుకే తనను రక్షిస్తున్నాడని అన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఆ ఘనత
## సాధించింది టీడీపీ, బీఆర్ఎస్ పార్టీలే

కేటీఆర్ చెప్పారు. 3 వేల బస్సులు ఇవ్వాలని ఆర్టీసీని కోరామని... ఆర్టీసీ సూత్రప్రాయంగా అంగీకరించిందని తెలిపారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఈ సమావేశం అతిపెద్ద సమావేశం అవుతుందని చెప్పారు. బహిరంగ సభ తర్వాత కార్యకర్తలు, విద్యార్థుల సభ్యత్వాలను నమోదు చేస్తామని తెలిపారు. సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుందని చెప్పారు. సభ్యత్వ నమోదు తర్వాత పార్టీ అధ్యక్ష ఎన్నిక ఉంటుందని తెలిపారు. రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లా కమిటీలను వేసుకుంటామని... ఆ తర్వాత జిల్లాల వారీగా కార్యకర్తలకు శిక్షణ సమావేశాలు ఉంటాయని కేటీఆర్ చెప్పారు. 12 నెలల పాటు ప్రతి నెల ఒక్కొక్క కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. బహిరంగసభకు ప్రభుత్వం అనుమతిని ఇవ్వకపోతే కోర్టు ద్వారా అనుమతిని పొందుతామని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ ను కేసుల్లో ఇరికించడం గురించే రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. లగచర్లలో రైతులు నిరసన చేశారని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో కూడా విద్యార్థులే ఉద్యమం చేశారని అన్నారు. విద్యార్థులపై కేసులు ఎత్తివేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. హెచ్ సీయూ భూముల్లో 100 ఎకరాలను చదును చేయడం వల్ల జంతువులు రోడ్ల మీదకు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో అనుముల ఇంటెలిజెన్స్
## విధ్వంసం సృష్టిస్తోందన్న కవిత

ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదని, అనుముల ఇంటెలిజెన్స్ అని ఎద్దేవా చేశారు. అనుముల ఇంటెలిజెన్స్ రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని మండిపడ్డారు. వారు పక్కకు తప్పుకుంటేనే రాష్ట్రం బాగుపడుతుందని అన్నారు. ప్రజలను మోసం చేయడమే అనుముల ఇంటెలిజెన్స్ పని అని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పని ఎందుకు చేయడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. 2011లో యూపీఏ హయాంలో కులగణన జరిగిందని, ఆ వివరాలు కూడా బహిర్గతం చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతల్లా తాము ఢిల్లీలో దొంగ దీక్షలు చేయబోమని, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిరవధిక దీక్ష చేస్తామని ఆమె అన్నారు. బిల్లులను ఆమోదించి నాలుగు వారాలవుతోందని, ప్రస్తుతం వాటి పరిస్థితి ఏమిటో చెప్పాలని కవిత నిలదీశారు. బిల్లుల ఆమోదం తర్వాత అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళతామని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు ఆ పనిచేయలేదని విమర్శించారు. బీజేపీతో రేవంత్ రెడ్డికి స్నేహం ఉందని, అందుకే అఖిలపక్షాన్ని తీసుకువెళ్లడం లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఢిల్లీ దీక్షలో తెలుగులో మాట్లాడారని, కానీ అక్కడ దీక్ష చేస్తే కేంద్రానికి అర్థమయ్యే భాషలో మాట్లాడాలని వ్యాఖ్యానించారు. ఏప్రిల్ 11న పూలే విగ్రహంపై ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

## కురిడి గ్రామాన్ని మోడల్ పర్యాటక
# కేంద్రంగా తీర్చిదిద్దుతాం: పవన్

మొదటి పేజీ తరువాయి



అమరావతి : అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రెండోరోజు పర్యటించారు. ఈ సందర్భంగా డుంబ్రిగుడ మండలంలోని కురిడి గ్రామాన్ని ఆయన సందర్శించారు. గ్రామంలో కొలువైన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులతో కలసి పంచామృతాలతో స్వామివారికి అభిషేకం చేశారు. అనంతరం ఆలయ అర్చకులు పవన్?కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత గిరిజనుల కోరిక మేరకు కురిడి గ్రామాన్ని పవన్ కల్యాణ్ సందర్శించారు. అక్కడ నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కురిడి గ్రామాన్ని మోడల్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గ్రామ దేవతల ఆలయాలను అభివృద్ధి చేసి స్థానికులకు ఉపాధి కల్పిస్తామని చెప్పారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉద్యాన పంటల మొక్కలను అందజేస్తామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, పర్యాటకశాఖ సంయుక్త కార్యాచరణతో గ్రామంలో ప్రకృతి వ్యవసాయం, పర్యాటకానికి ప్రోత్సాహకాలు కల్పిస్తామని పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా కురిడి గ్రామాభివృద్ధికి ఆయన తన సొంత నిధుల నుంచి రూ.5లక్షలు ప్రకటించారు. ఈ గ్రామాన్ని తాను దత్తత గ్రామంగా భావిస్తున్నట్లు చెప్పారు. అనంతరం సుంకర మెట్ట వద్ద అటవీశాఖ ఆధ్వర్యంలో కాఫీ తోటల్లో నిర్మించిన చెక్క వంతెనను పవన్ ప్రారంభించారు. పర్యటన ముగిసిన అనంతరం పవన్ రోడ్డు మార్గంలో విశాఖ ఎయిర్?పోర్ట్?కు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బయల్దేరారు. అటునుంచి సింగపూర్ వెళ్లనున్నారు. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఆయన చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడ్డాడు. ప్రస్తుతం మార్క్ శంకర్? ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. “కేరళ తరహాలో అరకు ప్రాంతాన్ని హెూంటూరిజం పేరిట అభివృద్ధి. కురిడి గ్రామాన్ని మోడల్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం. గ్రామ దేవతల ఆలయాలను అభివృద్ధి చేసి స్థానికులకు ఉపాధి కల్పిస్తాం. ఉపాధి హామీ పథకంలో ఉద్యాన మొక్కలను అందిస్తాం. కురిడి పంచాయతీ అభివృద్ధికి తన వంతు విరాళంగా రూ.5 లక్షలు ప్రకటిస్తున్నా. కురిడి గ్రామాన్ని దత్తత గ్రామంగా భావిస్తున్నాను.”

## అమరావతిలో చంద్రబాబు ఇంటి నిర్మాణానికి రేపు శంకుస్థాపన

మొదటి పేజీ తరువాయి



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంతిల్లు నిర్మించుకోనున్నారు. రేపు (ఏప్రిల్ 9) శంకుస్థాపన జరగనుంది. రాజధాని ప్రాంతంలో సీఎం చంద్రబాబు నివాసం ఏర్పాటు చేసుకోవడం పట్ల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. వెలగపూడి సచివాలయం వెనుక, ఈ9 రహదారి పక్కన కొంత భూమిని కొనుగోలు చేసిన చంద్రబాబు, బుధవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి గృహ నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. 2014లో రాజధానిగా అమరావతిని ప్రకటించిన తర్వాత, చంద్రబాబు నాయుడు పాలనను ఇక్కడి నుంచే కొనసాగించారు. అయితే, రాజధాని నిర్మాణంపైనే దృష్టి సారించిన ఆయన సొంతిల్లు నిర్మాణం గురించి పెద్దగా పట్టించుకోలేదు. 2024లో మళ్లీ అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, అమరావతిని దేశంలోనే అగ్రగామి రాజధానిగా తీర్చిదిద్దేందుకు కృతనిశ్చయంతో ఉన్నారు. ఈ క్రమంలోనే నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించి, నిర్మాణాలను వేగవంతం చేశారు. ఇప్పుడు సొంతిల్లు నిర్మాణం చేపట్టడం ద్వారా ప్రజలకు భరోసా కల్పించనున్నారు. చంద్రబాబు సొంతిల్లు కట్టుకుంటుండటంతో రాజధాని రైతుల్లోనూ నమ్మకం పెరిగింది. రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులు గత ప్రభుత్వ హయాంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు చంద్రబాబు స్వయంగా ఇల్లు నిర్మించుకుంటుండడంతో తమకు మంచి రోజులు వస్తాయని ఆశిస్తున్నారు. రాజధాని ఎంపిక నుంచి ఇప్పటివరకు జరిగిన ప్రతి కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యానికి చంద్రబాబు ప్రాధాన్యతనిచ్చారు. అమరావతిపై కుట్రలు జరిగినప్పుడు రాజధాని రైతులకు అండగా నిలిచారు. ఇప్పుడు ఆయన స్వయంగా ఇల్లు నిర్మించడంతో రాజధాని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర నిధులు, ప్రముఖ సంస్థల ఏర్పాటు, వేగంగా జరుగుతున్న నిర్మాణ పనులతో అమరావతి ప్రాంతంలో సానుకూల వాతావరణం నెలకొంది. చంద్రబాబు నివాస పనులతో అమరావతికి కొత్త శోభ వస్తుందని ప్రజలు భావిస్తున్నారు.


## అకాల వర్షాలతో తీవ్ర నష్టం
# - ప్రభుత్వం ఆదుకోవాలంటున్న అన్నదాతలు



ఏపీలో భారీ వర్షాల ప్రభావంతో నష్టపోయిన రైతులు - మామిడి, ధాన్యం, మొక్కజొన్న వంటి పంటలు పూర్తిగా దెబ్బతిని లక్షలాది రూపాయల నష్టం, ప్రభుత్వం స్పందించి పరిహారాన్ని కల్పించాలని విజ్ఞప్తి అకాల వర్షాలతో రైతన్నలకు తీవ్ర నష్టం వాటిల్లింది. మైలవరం నియోజకవర్గంలో జి. కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం మండలాలలో అధికంగా రైతులు నష్టపోయారు. మామిడి, ధాన్యం, మొక్కజొన్న, కాకర వంటి పంటలు పూర్తిగా దెబ్బతిని, లక్షలాది రూపాయల నష్టం వాటిల్లింది. అకాల వర్షాలకు నష్టపోయిన రైతన్నలు: గాలి వాన బీభత్సం వల్ల మామిడి పండ్లు నేలరాలి పోయాయని రైతులు వాపోయారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం కనుమూరులో ఈదురు గాలులకు మామిడి కాయలు నేలరాలాయి. ఎ. కొండూరు మండలం రామచంద్రపురంలో బొప్పాయి నేల వాలింది. అనుముల్లంకలో సైతం నేలవాలిన మొక్కజొన్నను స్థానిక తెలుగుదేశం నేతలు పరిశీలించారు. అనంతలో నేలకొరిగిన మామిడి పంట: అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం మోపిడి గ్రామంలో భారీ ఈదురు గాలులకు రైతు గొర్తి ఆదినారాయణ అనే రైతుకు చెందిన మామిడి పంట నేలరాలింది. దాదాపు ఐదెకరాల్లో భూమిలో అతడు మామిడి సాగు చేయగా ప్రస్తుతం పంట చేతికొచ్చింది. మరో నాలుగైదు రోజుల్లో కోయాల్సి ఉండగా ఇంతలోనే ఈదురు గాలులకు కాయలన్నీ రాలిపోవడం దురదృష్టకరం. సుమారు రూ.4 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధిత రైతు గొర్తి ఆదినారాయణ వెల్లడించారు. ప్రభుత్వం తమను అదుకోవాలని ఆయన కోరుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో తీవ్ర పంట నష్టం: సోమవారం సాయంత్రం అకాల వర్షం, ఈదురు గాలులతో ఎన్టీఆర్ జిల్లాలో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. విజయవాడ శివారు నున్న, కొత్తూరు తాడేపల్లి, రెడ్డిగూడెం, మైలవరం, ఎ.కొండూరు, తిరువూరు ప్రాంతాల్లో ఈదురు గాలులలకు మామిడి పంట దెబ్బతింది. ఎక్కువ స్థాయిలో చెట్టు నుంచి కాయలు రాలి కిందపడ్డాయి. రేపో, మాపో పంటను కోసి మార్కెట్?కు తీసుకువెళ్దామని రైతులు భావించేలోపే అకాల వర్షం వారి ఆశలను నేలకూల్చింది. అసలే ఈ ఏడాది అంతంతమాత్రంగా మామిడి దిగుబడులు రాగా, ఉన్న పంట కాస్తా వర్షార్పణమైంది. లక్షల రూపాయలు వెచ్చించి మరీ కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న మామిడి రైతుల పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. భారీ వర్షాలతో దెబ్బతిన్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అధికారులకు రైతులు మొర పెట్టుకుంటున్నారు.

## ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్?ఎస్?కు 100 సీట్లు

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్ : వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ బీఫారాలపై పోటీ చేసే వారంతా సునాయసంగా గెలిచే పరిస్థితి ఉందని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే వంద సీట్లు ఖాయమని బీఆర్?ఎస్? పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. ఓ సంస్థ హైదరాబాద్, రంగారెడ్డి మినహా 90 నియోజకవర్గాల్లో సర్వే చేయిస్తే బీఆర్ఎస్ 76 స్థానాల్లో గెలిచే అవకాశం ఉందని తేలిందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పనైపోయిందని ఒకటి, రెండు చోట్ల బీజేపీ ఉన్న లెక్క కాదని అన్నారు. పార్టీ రజతోత్సవ కార్యక్రమాల నేపథ్యంలో ఎర్రవెల్లిలోని తన నివాసంలో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ముఖ్య నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ నెల 27వ తేదీన వరంగల్ ఎల్కతుర్తిలో జరగనున్న బహిరంగసభ, పార్టీ రజతోత్సవ కార్యక్రమాల నిర్వహణపై సమావేశంలో చర్చించారు. వివిధ అంశాలకు కేసీఆర్ నేతలకు దిశానిర్దేశం చేశారు. అటు బీఆర్ఎస్ రజతోత్సవ పాటను కేసీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేసీఆర్? నేతలతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చాలా త్వరగా బదనాం అయిందని, తన రాజకీయ జీవితంలో ఇటువంటి ప్రభుత్వం, పాలనను చూడలేదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో అందిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇప్పుడు ప్రజలు కోల్పోయారని అందుకే తమను మళ్లీ కోరుకుంటున్నారని తెలిపారు. ఇప్పుడు నష్టపోయిన ప్రజలు గతంలో మంచి ఇచ్చిన పార్టీనే కోరుకుంటారు తప్ప ఇంకొకరిని కాదన్నారు. రాష్ట్రంలో బీజేపీ గురించి ప్రజలు ఆలోచించరని కేసీఆర్ వ్యాఖ్యానించారు. పార్టీ నేతలంతా నిత్యం ప్రజల్లో ఉండాలని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కేసీఆర్? సూచించారు. మహిళా రిజర్వేషన్లను దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్?లో మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేయాలని తెలిపారు. బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ రాష్ట్రం సొంతబిడ్డ లాంటిదని, బిడ్డ బాగోగులు తప్ప ఇంకోటి ముఖ్యం కాదని పేర్కొన్నారు. కానీ, మిగతా పార్టీలకు అలా ఉండదని, వారికి పదవుల కోసం రాజకీయం మాత్రమేనని ఆయనన్నారు. బీఆర్?ఎస్? రజతోత్సవ పాట ఆవిష్కరణ : బీఆర్ఎస్ రజతోత్సవ పాటను కేసీఆర్ ఆవిష్కరించారు. పార్టీ రజతోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బండెనక బండి కట్టి.. గులాబీల జెండ పట్టి.. అని పాట రాసి పాడారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు బీఆర్ఎస్ ప్రస్థానంపై పాటలు, కళారూపాలు రూపొందించాలని రసమయి బాలకిషన్?కు కేసీఆర్ సూచించారు.

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం

# మెరుగైన సర్జరీలకు డాక్టర్ ఏఐ!


అధునాతన వైద్య రంగం, ముఖ్యంగా శస్త్రచికిత్సల విభాగం కృత్రిమ మేధ(ఏఐ) సాయంతో శరవేగంగా రూపాంతరం చెందుతోంది. ఏ రోగికి ఎప్పుడు, ఎలా ఆపరేషన్ చేయాలో సిఫార్సు చేసే శక్తి ఏఐకి ఉంది. సర్జరీని సమర్థంగా నిర్వహించడంతో పాటు రోగి త్వరగా కోలుకోవడం వరకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది. ప్రత్యేకించి జీర్ణకోశ వ్యాధుల శస్త్రచికిత్సల్లో ఏఐ విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. అధునాతన వైద్య రంగం, ముఖ్యంగా శస్త్రచికిత్సల విభాగం కృత్రిమ మేధ(ఏఐ) సాయంతో శరవేగంగా రూపాంతరం చెందుతోంది. ఏ రోగికి ఎప్పుడు, ఎలా ఆపరేషన్ చేయాలో సిఫార్సు చేసే శక్తి ఏఐకి ఉంది. సర్జరీని సమర్థంగా నిర్వహించడంతో పాటు రోగి త్వరగా కోలుకోవడం వరకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది. ప్రత్యేకించి జీర్ణకోశ వ్యాధుల శస్త్రచికిత్సల్లో ఏఐ విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. వైద్యులు శస్త్రచికిత్సలను మరింత సమర్థంగా నిర్వహించడానికి కృత్రిమ మేధ తోడ్పడుతుంది. సాధారణంగా ఇతర ఆపరేషన్లకు భిన్నంగా తక్కువ కోతలతోనే జీర్ణకోశ శస్త్రచికిత్స చేయవచ్చు. లాప్రోస్కోపీ సాయంతో ఉదరం లోపలి భాగాలను చూస్తూ పెద్దపేగుకు కోలెక్టమీ వంటి శస్త్రచికిత్సలు చేయవచ్చు. ఈ ప్రక్రియలో ఏఐ ఎంతగానో ఉపకరిస్తుంది. నేడు రోగి శరీరంలో లోపాలను కనిపెట్టడానికి ముందుగానే గాట్లు పెట్టనక్కర్లేదు. ఎక్స్‌రే, ఎంఆర్ఐ, అల్ట్రాసౌండ్, సీటీస్కాన్, న్యూక్లియర్ మెడిసిన్ ద్వారా అంతర్గత అవయవాల పరిస్థితిని ముందే తెలుసుకోవచ్చు. దీన్ని ఇమేజింగ్ అంటారు. ఈ చిత్రాలను పరిశీలించి లోపం ఎక్కడుందో, దానికి ఎప్పుడు ఎలా శస్త్రచికిత్స చేయాలో ఏఐ సూచిస్తుంది. శరీరం లోపల ఏదైనా మచ్చ, కణితి ఏర్పడితే అది క్యాన్సర్‌గా మారే ప్రమాదముందా, లేదంటే ఇతర వ్యాధికి చిహ్నమా అనేది కృత్రిమ మేధ ద్వారా తెలుసుకోవచ్చు. శస్త్రచికిత్స చేసేటప్పుడు ప్రమాద ముప్పు గురించి ముందే హెచ్చరించి, ప్రత్యామ్నాయ సర్జరీ మార్గాలను ఏఐ ఇమేజింగ్ సూచిస్తుంది. ఇలాంటి ఏఐ అప్లికేషన్ల వల్ల శస్త్రచికిత్సను సునిశితంగా, అత్యంత కచ్చితత్వంతో నిర్వహించడం వీలవుతుంది. ముఖ్యంగా కణితుల తొలగింపులో పొరపాట్లు దొర్లకుండా జాగ్రత్త పడొచ్చు. అత్యవసర పరిస్థితి ఏర్పడితే ఏఐ తక్షణ సలహాలు అందించి ప్రత్యామ్నాయాలను చూపించి ఆదుకోగలదు. జీర్ణకోశ శస్త్రచికిత్సలకు ఇప్పటికే రోబోలు తోడ్పడుతున్నాయి. ఏఐ-రోబోల మేలు కలయిక వైద్యరంగాన్ని మరింతగా పరిపుష్టం చేస్తుంది. ఇండోసైనైన్ గ్రీన్(ఐసీజీ) ఫ్లోరసెన్స్ ఇమేజింగ్, యెల్లో ఎన్‌హాన్స్‌మెంట్ మోడల్స్ వంటి ఏఐ అప్లికేషన్ల సాయంతో జీర్ణకోశంలోకి చూస్తూ కచ్చితత్వంతో శస్త్రచికిత్స చేయవచ్చు. సర్జరీకి ఏర్పాట్లు చేసుకోవడానికి, ముందే సిమ్యులేషన్ ద్వారా అభ్యాసం చేయడానికి కృత్రిమ మేధ తోడ్పడుతుంది. ఉదాహరణకు కాలేయం నుంచి కొద్ది భాగాన్ని తొలగించేముందు దాని డిజిటల్ నమూనాను ఏఐ అందించడంతోపాటు అత్యంత సమర్థంగా, భద్రంగా సర్జరీ ఎలా చేయాలో సూచిస్తుంది. వ్యాధి ఎలా మారనుందో సర్జన్లు ముందే గ్రహించి, సరైన నిర్ణయాలు తీసుకోవడానికి 'జనరేటివ్ ఏఐ' తోడ్పడుతుంది. పెద్దపేగు శస్త్రచికిత్సకు ముందస్తు సమాచారం అందించి, ఆపరేషన్ జరిగేటప్పుడు ఉదరకోశంలో వస్తున్న మార్పులను పసిగట్టి హెచ్చరించడం ద్వారా ఆశించిన ఫలితం సాధించడానికి ఏఐ దోహదపడుతుంది. ఇలాంటి శస్త్రచికిత్స సమాచారాన్ని డిజిటల్ విధానంలో భద్రపరచి, దాన్ని నిశితంగా అధ్యయనం చేస్తే... ముస్ముందు ఎలాంటి లోపాలకూ తావులేకుండా సర్జరీలు చేయడం వీలవుతుంది. ఎవరైనా రోగి అవయవాలను, వారి ఆరోగ్య పరీక్షల వివరాలను ఏఐ సాయంతో వర్చువల్‌గా పునఃసృష్టి చేసి, సంక్లిష్ట శస్త్రచికిత్సలపై ముందుగానే సాధన చేయవచ్చు. శస్త్రచికిత్స చేసేటప్పుడు ఏవైనా పొరపాట్లు దొర్లితే వెంటనే వైద్యులను అప్రమత్తం చేసి, పరికరాలను సరైన విధంగా వాడటానికి జనరేటివ్ ఏఐ తోడ్పడుతుంది. రోగి సమాచారాన్ని విశ్లేషించి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తవచ్చో ముందే సూచించగలదు. పెద్దపేగు క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో ఏఐ సర్జన్‌కు చురుకైన సహాయకుడిగా, కుడిభుజంగా వ్యవహరించగలదు. ఆపరేషన్ తరవాత రోగిని అనుక్షణం కనిపెట్టుకుని ఉండి, అతడు లేక ఆమె కోలుకుంటున్న తీరును నమోదు చేస్తుంది. రోగిలో అవాంఛనీయ మార్పులు వస్తే, వెంటనే పసిగట్టి హెచ్చరిస్తుంది. శస్త్రచికిత్సకు ముందు రోగికి తన అనారోగ్యంపై అవగాహన కల్పించడానికి ఏఐ తోడ్పడుతుంది. ఆపరేషన్ ఎలా చేస్తారు, దాని ఫలితాలు ఎలా ఉంటాయి, ఎప్పుడు కోలుకుంటాం... ఇలాంటి సందేహాలను నివృత్తి చేసి రోగికి భరోసా కల్పిస్తుంది. వ్యక్తిని బట్టి ఎలాంటి మందులు, శస్త్రచికిత్స అవసరమో నిర్ధారించడానికీ కృత్రిమ మేధ తోడ్పడుతుంది. ఫలానా రోగికి ఫలానా అవాంతరం ఏర్పడవచ్చని ఏఐ ముందుగానే హెచ్చరిస్తుంది. అందువల్ల, వైద్యులు కచ్చితమైన నిర్ణయాలు తీసుకుని శస్త్రచికిత్సను అత్యంత సమర్థంగా, త్వరగా పూర్తిచేసే అవకాశం ఉంటుంది. మానవ తప్పిదాలకు అంతగా ఆస్కారం ఉండదు. పైగా తక్కువ గాట్లతో సర్జరీ పూర్తవుతుంది కాబట్టి, రోగి త్వరగా కోలుకుని తక్కువ సమయంలోనే ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అవుతాడు. నేడు ఏఐతో పనిచేసే పరికరాల(వేరబుల్ డివైజెస్)ను శరీరంపై ధరించగలుగుతున్నాం. వీటి ద్వారా రోగి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు ఎప్పటికప్పుడు కనిపెట్టుకుని ఉండగలుగుతున్నారు. ఒకవేళ శరీరంలో ఏవైనా అవాంఛనీయ మార్పులు వస్తుంటే ఏఐ అల్గోరిథమ్స్ వెంటనే వైద్యుణ్ని హెచ్చరిస్తాయి. అంతేకాదు, లాప్రోస్కోపీ ద్వారా పెద్దపేగు శస్త్రచికిత్స చేయించుకున్న వ్యక్తి తరవాత పాటించాల్సిన ఆహార నియమాలు, నొప్పి నివారణ పద్ధతులు, చేయాల్సిన వ్యాయామాలను సిఫార్సు చేస్తాయి.

# ట్రంప్ విధ్వంసం



'గ్రేట్ డిక్టేటర్' చిత్రంలో హిట్లర్ పాత్రధారిగా అభినయించిన చార్లీ చాప్లిన్ గ్లోబ్‌తో ఇష్టానుసారం ఆటలాడుకుంటున్న దృశ్యం ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. కేవలం రెండేళ్లలో మీరు ప్రపంచానికే చండశాసనుడు కావొచ్చని చెప్పిన సలహాదారును... తనకు కాసేపు ఏకాంతం కావాలని బయటకు పంపి ఆ గ్లోబ్‌తో రకరకాల విన్యాసాలు చేస్తాడు. చివరికది మొహమ్మీదే భళ్లున బద్దలుకావటంతో ఆ ముచ్చట ముగుస్తుంది. జాత్యహంకారం తలకెక్కి ప్రపంచాన్ని పాదాక్రాంతం చేసుకోవాలని కలలుగన్న హిట్లర్‌పై అది తిరుగులేని వ్యంగ్యాస్త్రం. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు అలాంటి ఆశలేం లేవుగానీ... వర్తమాన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అమరికను తలకిందులు చేయాలన్న సంకల్పం... అందువల్ల అమెరికా భారీగా లాభపడుతుందన్న మూఢ విశ్వాసం ఆవరించినట్టుంది. పర్యవసా నంగా గత గురువారం నుంచి అంతర్జాతీయ మార్కెట్లన్నీ అధోగతిలో పయనిస్తున్నాయి. ట్రంప్ విధించిన ప్రతిచర్య సుంకాలతో మాంద్యం ముప్పు తప్పదన్న భయం వెన్నాడుతుండగా ప్రధాన ఈక్విటీల విచ్చలవిడి అమ్మకాలతో మార్కెట్లు పతనమవుతున్నాయి. మన బీఎస్ఈ, నిఫ్టీల్లో ఒక్క రోజులో రూ. 14 లక్షల కోట్ల సంపద ఆవిరైందని చెబుతున్నారు. ఆఖరి క్షణంలో స్వల్పంగా కోలుకో వటం వల్ల ఇక్కడితో ఆగింది గానీ రేపన్నరోజు బాగుంటుందన్న భరోసా చాలామందికి లేదు. దేన్నయినా తట్టుకోగల సామర్థ్యమున్న మన ఆర్థిక వ్యవస్థవల్ల త్వరలోనే సాధారణ స్థితి ఏర్పడగల దని చెబుతున్న నిపుణులూ ఉన్నారు. అంతర్జాతీయంగా అయితే ఎక్కడా ఆశారేఖ కనబడటం లేదు. డాలర్ బలహీనపడటం, చమురు ధరలు పడిపోవటంలాంటి పరిణామాలన్నీ కేవలం మదుపరుల్లో తాత్కాలికంగా అలుముకున్న నిరాశా నిస్పృహల వల్లే అని నమ్మడానికి ఎవరూ సిద్ధంగా లేరు. చిత్రమేమంటే... ఇంత జరుగుతున్నా ఈ సంక్షోభాన్ని తాత్కాలికమైనదిగానే ట్రంప్ పరిగణిస్తు న్నారు. తానిచ్చిన డోస్ పనిచేయటం మొదలెట్టాక అమెరికా ఆర్థిక వ్యవస్థ శరవేగంతో ఎదుగుతుందని విశ్వసిస్తున్నారు. ఇదంతా చూస్తూ కూడా అధికార రిపబ్లికన్లు నోరెత్తరు. విపక్ష డెమాక్రాట్లూ మౌనంగానే ఉంటారు. సాధారణ ప్రజానీకం 'హ్యాండ్సాఫ్ ట్రంప్' అంటూ వేలాదిగా రోడ్లపైకొస్తున్నారు. మొత్తానికి ప్రపంచీకరణ కళ్లముందు కుప్పకూలుతోంది. ఈ ప్రపంచీకరణలో భాగస్వాములు కావటానికి ససేమిరా అన్న వర్ధమాన దేశాల పాలకులను నయానో భయానో దారికి తెచ్చి అక్కడి వనరులన్నిటినీ అమె రికా ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఎడాపెడా వాడుకున్న అమెరికా... ట్రంప్ ఏలుబడి వచ్చాక దానికి విరుద్ధమైన పోకడలకు పోతోంది. ఇన్నేళ్లుగా అమెరికాను అన్ని దేశాలూ దోచుకున్నాయని ఎదురు ఆరోపిస్తోంది. గతవారం 'అమెరికా విముక్తి దినం' రోజున మిత్రులు, ప్రత్యర్థులన్న విచక్షణ కూడా లేకుండా సుంకాల మోత మోగించేందుకు ట్రంప్ అధ్యక్షుడికి వుండే 'ఎమర్జెన్సీ' అధికారాలను వినియోగించుకున్నారు. కేవలం యుద్ధ సమయాల్లో వాడుకోవాల్సిన ఈ అధికారాలను రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్షంగా ఆయన చేజిక్కించుకున్నా అమెరికన్ కాంగ్రెస్‌గానీ, ఇన్నాళ్లుగా స్వేచ్ఛా వాణిజ్యాన్ని ప్రోత్సహించిన రిపబ్లికన్లు గానీ, బహుళజాతి కార్పొరేషన్లు గానీ నోరెత్తక పోవటం ఆశ్చర్యకరం. కేవలం కెనడాపై విధించిన అదనపు సుంకాలను రద్దు చేయటం వంటి పరిమిత చర్య మినహా సెనేట్ మౌనంగా ఉండిపోయింది. ఈమాత్రం చర్యను కూడా ట్రంప్ మద్దతుదారులు సహించలేకపోతున్నారు. మాదకద్రవ్య ముఠాలను అదుపు చేయటా నికి విధిస్తున్న సుంకాలను వ్యతిరేకిస్తారా అంటూ బ్లాక్‌మెయిల్‌కు దిగుతున్నారు. ఈ సుంకాల విధింపు గుడ్డెద్దు చేలో పడిన చందాన ఉన్నదని జనాభా పెద్దగాలేని హెర్డ్ అండ్ మెక్‌డోనాల్డ్ ద్వీపాల వంటి అతి చిన్న ప్రాంతాలను సైతం వదలని తీరు గమనిస్తే తెలుస్తుంది. ప్రపంచంలో అమెరికా స్థానాన్ని కైవసం చేసుకుని, అగ్రగామిగా నిలబడాలని దశాబ్దాలుగా చైనా పథకాలు పన్నుతోంది. ట్రంప్ దాన్ని వేగవంతం చేశారు. సుదీర్ఘకాలం నిర్మించుకున్న అనుబంధం కారణంగా ఇన్నాళ్లూ పాశ్చాత్య ప్రపంచం అమెరికాను సమర్థిస్తూ పోయింది. కెనడా, బ్రిటన్, జర్మనీ, జపాన్, ఆస్ట్రేలియా వంటివన్నీ అమెరికా ఏం చేసినా అది లోకకల్యాణం కోసమే నన్నట్టు వంతపాడాయి. ఇలాంటి అనుకూలతలు లేని కారణంగానే పూర్వపు సోవియెట్ అయినా, ప్రస్తుత రష్యా అయినా, చైనా అయినా దీటుగా నిలబడలేకపోయాయి. కానీ ట్రంప్ దాన్ని కాస్తా మార్చేశారు. కెనడా కొత్త ప్రధాని మార్క్ కేర్నీ మాటల్లో చెప్పాలంటే 'అమెరికా ఇక విశ్వసించదగ్గ భాగస్వామి కాద'ని తేలిపోయింది. జర్మనీ చాన్సలర్ కాబోతున్న ఫ్రెడరిక్ మెర్జ్ అయితే ఇంకాస్త ముందుకుపోయారు. అమెరికా నుంచి యూరప్ స్వాతంత్ర్యాన్ని సాధించాలని పిలుపు నిచ్చారు. ఇదంతా చివరకు ప్రపంచంలో చైనా పలుకుబడి పెరగడానికి దోహదపడుతుందన్న స్పృహ ట్రంప్‌కు లేకుండా పోయింది. నియమాల ఆధారిత ప్రపంచమే ధ్యేయం అంటూ ఇండో%-%పసిఫిక్ ప్రాంతంలో చైనాకు వ్యతిరేకంగా క్వాడ్‌ను రూపొందించి అమెరికా మనల్ని అందులో భాగస్వా ముల్ని చేసింది. సందర్భం వేరు కావొచ్చుగానీ ఆర్థికరంగంలో ఇవాళ అన్ని నియమాలనూ ఉల్లంఘిస్తున్న అమెరికాను క్వాడ్ విషయంలో మనం విశ్వసించవచ్చా అన్న సందేహం కలిగితే ఆశ్చర్యమే ముంది? మౌలికంగా మార్కెట్లు కచ్చితమైన అంచనాల ఆధారంగా ముందుకు కదులుతాయి. మదుపుదార్లు స్వేచ్ఛగా, నిర్భయంగా పెట్టుబడులు పెడతారు. సంపద పోగవుతుంది. కానీ ట్రంప్ చర్యలతో అంతా తలకిందులైంది. ఇక, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కోలుకోవటం ఇప్పట్లో సాధ్యమా?

# చెట్లు కుమిలుతున్న దృశ్యం



నగరం అప్పుడప్పుడే మేలుకుంటున్న వేళ డాబా మీదికి వెళ్ళి చూడండి: ఎప్పుడు మేలుకున్నాయో తెలియదు, ఎలా వచ్చాయో తెలియదు, చుట్టూ ఉన్న పెద్ద పెద్ద చెట్ల మీద, చిన్న చిన్న మొక్కల మీద, ఎక్కడబడితే అక్కడ చిన్నాపెద్దా పక్షులు, రంగురంగుల బుల్లి బుల్లి పిట్టలు! అవి నిర్విరామంగా కిచకిచల ధ్వనులు చేస్తూనే ఉంటాయి. అవి వాటితో అవి మాట్లాడుకోవడంబీ ఒకరి ఉల్లాసాన్ని ఒకరు పంచుకోవడంబీ కొమ్మమీంచి కొమ్మకు, ఆకుమీంచి ఆకుకు గెంతుతాయి,మందారపుష్పాల మెత్తని కేసరకాండాన్ని పట్టుకుని ఊగుతాయి. అది వాటి క్రీడావినోదం. అది కూడా కాసేపే! ఉషఃకాలపు పిల్లగాలులు చల్లచల్లగా వీస్తున్నప్పుడు, సూర్యుడు పూర్తిగా పొడుచుకు రానప్పుడు, పరిసరాలు వేడెక్కనప్పుడు, మరీముఖ్యంగా మానవ సంచారం మొదలవనప్పుడు! ఆ తర్వాత అవి అదృశ్యం! ఎక్కడికెడతాయో తెలియదు, రోజంతా ఎక్కడుంటాయో తెలియదు! వాటి గురించి ఎప్పుడైనా క్షణకాలం ఆలోచించి చూడండి, అప్పుడేమనిపిస్తుంది? బహుశా, ఎప్పుడో వేల సంవత్సరాల క్రితం మానవ ధూర్తరాష్ట్రులతో ఆడిన జూదంలో ఓడిపోయి జనారణ్యంగా మారిన తమదైన అరణ్యంలోనే అజ్ఞాతవాసం చేస్తున్న పాండవుల అనంత సంతతి కాదుకదా అనిపిస్తుంది. అవి రోజూ పొద్దుటే కాసేపు తమ కొమ్మల మీద, తమ ఆకుల మధ్య ఇంద్రధనువుల్ని ఆవిష్కరిస్తూ కోలాహలంగా తిరుగుతూ ఉంటే ఆ చెట్లకెంత సంబరం! ఆ చెట్లూ, పిట్టలూ ప్రకృతి చరిత్ర పుటల్లోని తమ గురించిన అధ్యాయాలను మనిషి నిర్దాక్షిణ్యంగా చెరిపేసి పూర్తిగా సొంత అధ్యాయాలతో నింపేసుకున్న తర్వాత, కేవలం ప్రాచీన స్మృతులుగా మారిన తమ అనుబంధం గురించిన ఊసులు ఆ కాసేపూ నెమరేసుకుంటాయి కాబోలు! పక్షులతో పోల్చితే చెట్ల పరిస్థితి మరీ ఘోరం. అవి ఎగరనూ లేవు, ఆపైన వాటివి భారీకాయాలు కనుక అజ్ఞాతవాసయోగం కూడా వాటికి లేదు. తమ కొమ్మల మీద, తమ వేళ్ళ మీద మనిషి గొడ్డలి వేటు ఏ క్షణంలో పడుతుందో నన్న నిత్యభయగ్రస్త జీవితాన్ని నిలువు కాళ్ళమీద గడపక తప్పదు. చెట్లు కూలుతున్న దృశ్యం గురించి, రాక్షసుని వెన్నెముకపై ప్రతిష్ఠించిన నగరం గురించి, నగరంలో మనిషి కంటక శరీరుడిగా మారడం గురించి, సర్వత్రా వినిపించే కఠోర శబ్దాలు,ధ్వంసక్రీడ, దగ్ధక్రీడల గురించి, పూల చెట్లు విలపించడం గురించి, నిద్రలో నడుస్తున్న మనిషి నెత్తుటి మడుగును దాటలేడని చెప్పి అవి శపించడం గురించి%-% కవి అజంతా రాస్తాడు. అవును, నిజమే, నిద్రలో నడుస్తున్న మనిషి ప్రకృతిలోని సమస్త జీవజాలం మనుగడనూ నెత్తుటి మడుగు చేశాడు, తను సృష్టించిన ఆ మడుగును తను కూడా దాటలేని పరిస్థితిని తెచ్చుకుంటూనే ఉన్నాడు. ఒకప్పుడంతా అడవేనన్న సంగతి మరచిపోయి, నగరమే నిత్యమూ, సత్యమనే భ్రమలో పడిపోయాడు. చెట్లను కూల్చడం, వాటిని ఆశ్రయించుకున్న జీవజాలానికి నిలువనీడ లేకుండా చేయడమే అభివృద్ధి అని నిర్వచించుకుంటున్నాడు. తను కూడా భాగమైన ప్రకృతికి దూరమై ఒంటరివాడై పోతున్నాడు. అంతా తన ప్రయోజకత్వం, తానే భువికధినాథుడినని విర్రవీగుతున్నాడు. తను నెత్తిన మోసే తన పౌరాణిక, ఇతిహాస వారసత్వం నుంచి కూడా మనిషి పాఠాలు నేర్చుకోవడం లేదు. ఎగిరే పర్వతాల గురించి, మానవరూపం ధరించి మాట్లాడే నదుల గురించి, మాట్లాడే పక్షులు, జంతువుల గురించి అవి చెబుతాయి. అది, నువ్వు కూడా ప్రకృతిలో భాగమే సుమా అని గుర్తుచేయడంబీ ప్రకృతిలో ఏ జీవీ ఎక్కువా కాదు, తక్కువా కాదు, అన్నింటికీ జీవించే హక్కు ఉందని చెప్పడం! అడవులకు, అక్కడి సమస్త పాణులకు రక్షణ కల్పించవలసిన అవసరం గురించి అర్థశాస్త్రం చెబుతుందిబీ అడవులూ, వాటిని ఆశ్రయించుకుని బతికే జీవులూ రాజ్యంలో భాగం కాని, స్వతంత్ర అస్తిత్వాలన్న సంగతిని ఆనాటి రాజుల వివేకం చెబుతుంది. ప్రాకృతికమైన పూర్తి అవగాహనతో పూర్వులు గీసిన ఈ లక్ష్మణ రేఖలన్నీ ఏమైపోయాయి? అడవిపై విచక్షణా రహితమైన రాజ్యపు రాబందు రెక్క పరచిందెవరు?! సమకాలీన శాస్త్రవిజ్ఞాన పాఠాలు కూడా మనిషి తలకెక్కడం లేదుబీ ఈ విశ్వమూ, భూమీ,అందులోని ప్రకృతీ తమవైన ప్రణాళికను, తమవైన కేలండర్‌ను అనుసరిస్తాయనీ, మనిషి ప్రణాళికలనూ, కేలండర్‌నూ అవి ఏ క్షణంలోనైనా కుప్పకూల్చగలవనే ఎరుక లేదు. వందల కోట్ల సంవత్సరాల భూమి చరిత్రలో ఎన్నో మంచుయుగాలు దొర్లాయి. భూకంపాలు, వరదలు, అగ్నిపర్వత విస్ఫోటాలు జీవి మనుగడను ఎన్నో మలుపులు తిప్పాయి. ఎంతో చరిత్రను తిరగరాశాయి. జీవపరిణామం ఎన్నో మార్పులు చెందింది. మానవ పరిణామంలో ఇప్పుడు చూస్తున్నదే తుది అంకం కాదు, మరిన్ని అంకాలకు అవకాశముందని జన్యుశాస్త్రజ్ఞులు హెచ్చరిక. మరి జంతువులు సహా ఇతర జీవజాలం సంగతేమిటి? మనిషిలోలానే వాటిలో కూడా ఏదైనా ఉత్పరివర్తన జరిగి అవి మనిషి స్థానాన్ని ఆక్రమిస్తే?! అది ప్రస్తుతానికి విపరీత ఊహలా అనిపించవచ్చు, కానీ ప్రకృతి గర్భంలో ఏ రహస్యాలు దాగున్నాయో ఎవరికి తెలుసు? కనుక మనిషి నేర్చుకోవలసింది వినమ్రత! ప్రకృతిపట్లా, అందులోని చరాచరాలన్నిటిపట్లా సమభావం, సమరసభావం!! పగబట్టి తిరగబడే ప్రకృతి ముందు తను పిపీలకమన్న ఆత్మజ్ఞానం!!

# దిద్దుబాటా... ఇంకో పొరపాటా?

కేంద్ర ప్రభుత్వం ఆశించినట్టుగానే హెచ్‌సీయూ ప్రతిష్ఠాత్మక విద్యా కేంద్రంగానే వెలుగొందింది. వారసత్వంగా సంక్రమించిన భూమిని కేటాయించడం, గౌరవ హోదాను అనుభవించడం తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదు. ఖర్చంతా యూజీసీ పద్దులే భరించాయి. యూనివర్సిటీని స్థాపించిన యాభయ్యేళ్లకు దాని భూములపై ఇప్పుడు జాతీయస్థాయిలో వివాదం జరుగుతున్నది. నిజానికి పాతికేళ్ల కిందనే ఈ చర్చను లేవనెత్తి ఉండాలి. ఆనాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుకు అప్పటి మీడియా కరపత్రికల్లా వ్యవహరించడం వల్ల, కేంద్రంలో కూడా ఆయన మిత్రపక్షమే ఉన్నందువల్ల చర్చ జరగలేదు. యూనివర్సి టీకి కేటాయించిన 2300 ఎకరాల్లో 800 ఎకరాల సంతర్పణ వివిధ సంస్థల పేర్లతో ఇష్టారాజ్యంగా జరిగి పోయింది. ఉస్మానియా యూనివర్సిటీకి ఉద్యమాల పుట్టినిల్లుగా పేరుండేది. ఉద్యమాల పర్యవసానంగా పుట్టిన యూనివర్సిటీ హైదరా బాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం. ఒక భావోద్వేగ పూరితమైన నేపథ్యం హెచ్‌సీయూ ఆవిర్భావానికి కారణమైంది. 1969, 1972 సంవత్సరాల్లో రెండు ఉధృతమైన ప్రత్యేక రాష్ట్ర ఉద్య మాలను తెలుగు నేల చూడవలసి వచ్చింది. ఆ ఉద్యమాలను చల్లార్చి ఉమ్మడి రాష్ట్రాన్ని కొనసాగించడం కోసం ఒక రాజీ ఫార్ములాగా ఆరు సూత్రాల పథకాన్ని కేంద్రం ముందుకు తెచ్చింది. అందులో ఒక అంశం హైదరాబాద్‌లో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు! విద్యారంగంలో వెనుకబాటుతనా నికి గురైన ప్రాంతంగా ఉన్న తెలంగాణలో ఒక ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ఏర్పాటు, రాష్ట్ర రాజధానిలో ఆంధ్ర ప్రాంత విద్యార్థులకు కూడా సమాన అవకాశాలు లభించే విధంగా దాన్ని కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం ఉభయతారకంగా ఉంటుందని భావించారు. ఇందుకోసం రాజ్యాంగ సవరణ అవసరమైంది. 32వ సవరణ ద్వారా 371వ అధికరణానికి 'ఈ' అనే సబ్‌క్లాజ్‌ను జోడించారు. పార్లమెంట్ ఒక చట్టం ద్వారా హైదరాబాద్‌లో ఒక 'సెంట్రల్' యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి ఈ క్లాజ్ అవకాశం కల్పించింది. ఆ మేరకు హైదరాబాద్ విశ్వవిద్యాలయ చట్టం 1974ను పార్లమెంట్ ఆమోదించింది. అదే సంవత్సరం సెప్టెంబర్‌లో గెజెట్‌లో ఈ చట్టాన్ని ప్రచురించారు. భారత రాజ్యాంగంలో 371వ అధికరణం కింద ప్రస్తావించిన ఏకైక విశ్వవిద్యాలయం హెచ్‌సీయూ మాత్రమే! అప్పటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ ఆదేశాల మేరకు నాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుమారుగా 2,300 ఎకరాల భూమిని హైదరాబాద్ నగర కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న గచ్చిబౌలిప్రాంతంలో కేటాయించింది. ఈ భూమిని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడమో, లేక ప్రైవేట్ వ్యక్తుల నుంచి సేకరించడమో చేయలేదు. పూర్వపు హైదరాబాద్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల పరిధిలో వాటిని ఆనుకొని ఉన్న ఇతర జిల్లాల్లో ఉన్న భూములన్నీ నవాబ్ సొంత భూములుగా ('సర్ఫెఖాస్'గా) పరిగణించేవారు. పోలీస్ యాక్షన్ తర్వాత 'హైదరాబాద్ స్టేట్' ఇండియన్ యూనియ న్‌లో విలీనమైంది. నైజాం... భూములన్నీ హైదరాబాద్ స్టేట్‌కు వారసత్వంగా లభించాయి. ఇందుకోసం మీర్ ఉస్మాన్ అలీఖాన్ జీవించి ఉన్నంతకాలం పెద్దమొత్తంలో కేంద్ర ప్రభుత్వం ప్రతి యేటా రాజభరణం చెల్లించింది. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు తర్వాత హైదరాబాద్ చుట్టూ ఉన్న వేలాది ఎకరాల భూములు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు అందుబాటులోకి వచ్చాయి. హైదరాబాద్ నగరంలో డజన్లకొద్ది కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల ఏర్పాటుకు ఈ భూముల లభ్యతే కారణం. హెచ్‌సీయూను ఒక ప్రతిష్ఠాత్మక విద్యా కేంద్రంగా మల చాలని కేంద్రం భావించినందు వల్ల అప్పటికి ప్రపంచ స్థాయిలో పేరున్న యూనివర్సిటీలను దృష్టిలో పెట్టుకొని వాటి స్థాయి లోనే భూములను కేటాయించాలని భావించారు. ఈ భూము లను కేటాయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక జీవోను కూడా విడుదల చేసింది. కాకపోతే భూముల రిజిస్ట్రేషన్ జరగలేదు. అటువంటిది అవసరమని కూడా నాటి యూని వర్సిటీ పాలకవర్గాలు భావించలేదు. హెచ్‌సీయూకు చీఫ్ రెక్టార్‌గా ఒక గౌరవ హోదా కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పార్లమెంట్ చట్టపరంగానే కట్టబెట్టింది. కంచే చేను మేస్తుందని ఎవరు భావిస్తారు! అందువల్ల టెక్నికల్‌గా ఆస్తుల బదలాయింపు జరగలేదు. కేంద్ర ప్రభుత్వం ఆశించినట్టుగానే హెచ్‌సీయూ ప్రతి ష్ఠాత్మక విద్యా కేంద్రంగానే వెలుగొందింది. వారసత్వంగా సంక్ర మించిన భూమిని కేటాయించడం, గౌరవ హోదాను అనుభవించడం తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదు. ఖర్చంతా యూజీసీ పద్దులే భరించాయి. యూనివర్సిటీని స్థాపించిన యాభయ్యేళ్లకు దాని భూములపై ఇప్పుడు జాతీయస్థాయిలో వివాదం జరుగుతున్నది. నిజానికి పాతికేళ్ల కిందనే ఈ చర్చను లేవనెత్తి ఉండాలి. ఆనాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుకు అప్పటి మీడియా కరపత్రికల్లా వ్యవహరించడం వల్ల, కేంద్రంలో కూడా ఆయన మిత్రపక్షమే ఉన్నందువల్ల చర్చ జరగలేదు. యూనివర్సిటీకి కేటాయించిన 2300 ఎకరాల్లో 800 ఎకరాల సంతర్పణ వివిధ సంస్థల పేర్లతో ఇష్టారాజ్యంగా జరిగి పోయింది. మిగిలిన దాంట్లో 400 ఎకరాల భూమిని తాడూ బొంగరం లేని క్రీడా నిపుణుల పేరుతో బిల్లీరావు అనే వ్యక్తికి కారుచౌకగా చంద్రబాబు కట్టబెట్టారు. అదీ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో, కేబినెట్ అనుమతి కూడా లేకుండానే ఈ కేటా యింపులు జరిగాయి. ఈ నాలుగొందల ఎకరాలు చాలవని ఎయిర్‌పోర్టు సమీపంలో మరో నాలుగొందల యాభై ఎకరా లను కూడా కట్టబెట్టారు. ఆనాటికి దేశంలోని అతిపెద్ద స్కాముల్లో ఈ బిల్లీరావు భూబాగోతం కూడా ఒకటి. వెంటనే ఎన్నికలు రావడం, చంద్రబాబు ప్రభుత్వం ఓడిపోవడం,తదనంతరం అధికారంలోకి వచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డిప్రభుత్వం ఈ అక్రమ కేటాయింపును రద్దు చేయడం తెలిసిన విషయాలే! రద్దును సవాల్ చేస్తూ బిల్లీరావు కోర్టుల్ని ఆశ్రయించి ఇరవయ్యేళ్లపాటు వ్యాజ్యాన్ని నడిపాడు. రాష్ట్ర ప్రభుత్వాలు గట్టిగానే నిలవడంతో ఇరవయ్యేళ్ల తర్వాత గత సంవత్సరమే సుప్రీంకోర్టు తుది తీర్పునిస్తూ ఈ 400 ఎకరాలు ప్రభుత్వాని వేనని తేల్చేసింది. కేవలం టెక్నికల్‌గానే ప్రభుత్వ భూములు అనుకోవాలి. యూనివర్సిటీకి ఈ భూములను కేటాయించినట్టు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అప్పటి రాష్ట్ర ప్రభుత్వ కార్య దర్శి రామచంద్రారెడ్డి యూనివర్సిటీ అధికారులకు 1975లోనే ఫిబ్రవరి 21న డీఓ లెటర్ ద్వారా కమ్యూ నికేట్ చేశారు. 2,300 ఎకరాలు కేటాయించినట్టు అందులో స్పష్టంగా పేర్కొన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రేషన్ చేసుకోలేదు గానీ, ఆ రోజుల్లో రెండు కోట్లు ఖర్చుపెట్టి కాంపౌండ్‌వాల్ కట్టించింది. క్కడ తలెత్తుతున్న కీలకమైన ప్రశ్న ఏమిటంటే, రెండు ప్రాంతాల్లో జరిగిన ఉద్యమాల నేపథ్యంలో ఆరు సూత్రాల పథకంలో భాగంగా ఏర్పడిన యూనివర్సిటీ ఇది. పార్లమెంట్‌లో ప్రత్యేకంగా చట్టాన్ని చేసి ఏర్పాటుచేశారు. రాజ్యాంగంలో పొందుపరిచారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా భూముల్ని కేటాయించింది. ఈ భూముల్ని అకడమిక్ అవసరాలకు మాత్రమే వినియోగించాలని సాక్షాత్తూ రాష్ట్ర ప్రభుత్వమే

## కాలువలు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలి

### - డీవీఎంసీ సభ్యులు కాకర్ల శాంతికుమార్




:కర్నూలు : దేవనకొండ మండలంలో పంట కాలువలు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలనీ డీవీఎంసీ సభ్యులు కాకర్ల శాంతికుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి మరియు కర్నూలు జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు ని కలిసి దేవనకొండ సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది . కర్నూలు జిల్లా లో అత్యంత వెనకబడిన ప్రాంతం దేవనకొండ మండలం ఈ మండలలో హంద్రీ నీవా ప్రాజెక్టు కుడి కాల్వ ద్వారా దాదాపుగా దేవనకొండ మండలానికి 40 వేల ఎకరాలకు సాగునీరు అందించాలి కుడి కాల్వ ద్వారా అరకొర నీరు విడుదల చేస్తున్నారు కానీ ప్రస్తుతం పంట కాలువలు పూర్తి కాకపోవడంతో రైతులు తీవ్ర కరవు బారిన పడుతున్నారు ఒకే వేల కాలువ ద్వారా నీరు పొలానికి పెట్టుకోవాలి అంటే ఖర్చు తో కూడిన నీటి ఆయిల్ఇంజన్లు ఏర్పాటు చేసుకొని రైతులు నష్టపోతున్నారు తమరు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఈ మండలంలో పిల్ల పంట కాలువలు పూర్తి చేస్తే ఈ మండలం శాశ్విత కరువు రహిత మండలంగా మారుతుందని కోరారు.దేవనకొండ మండలలో ఉన్న అన్ని గ్రామాల్లో చెరువులకు హంద్రీ నీవా నీరు విడుదల చేయాలి దీనిద్వారా గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా ఉంటుందనీ తెలిపారు.ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న హంద్రీ నీవా కాలువ లో నీరు ముందుకు పోకుండా చెట్లు చెదర తో నీరు నిల్వ ఉండిపోతుంది కాబట్టి నీరు లేని సమయంలో ఎక్కడికి అక్కడ ఆ గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తే బాగుంటుంది అదేవిధంగా వ్యవసాయ ఆధారిత కూలీలకు రైతులులకు ఉపాధి దొరుకుతుంది. పై సమస్యలు పరిష్కారం చేయాలి అని కోరారు.




## పవన్ కుమారుడు స్కూల్ ప్రమాదంలో ఒకరు మృతి.





ఆత్మకూరు ఏప్రిల్ 08. మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెలపవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు కొణిదెలశంకర్ చదువుతున్న సింగపూర్ స్కూల్లో ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే ఇందులో మొత్తం 19 మందికి గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు కాళ్లకు స్వల్ప గాయాలతో పవన్ కుమారుడికి కూడా చికిత్స కొనసాగుతుంది .కాగా ఈ ప్రమాదంలో ఒక విద్యార్థి మృతి చెందినట్లు పాఠశాల యాజమాన్యం వెల్లడించింది.

## ఆలూరు ప్రజల తాగునీటి దాహాన్ని తీర్చండి మంత్రిని కోరిన

### జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్



ఆలూరు : ఆలూరు పట్టణంలో ప్రజలకు తాగునీటి కష్టాలు. వేసవి తాపంతో విలవల లాడుతున్న ప్రజలు. పట్టణ ప్రజలకు తాగునీరు అందించాలని మంత్రికి విన్నవించిన బెంగళూరు కిషోర్. మంగళవారం ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని కలసి ఆలూరు ప్రజల నీటి కష్టాలను తీర్చాలని విన్నపం. ప్రతి ఇంటా వేసవికి తాగునీటి కష్టాలు ఉంటాయని మంత్రి నిమ్మల నాయుడికి విన్నవించి వినతి పత్రం అందజేశారు. ఆలూరు పైన దయవుంచి తాగు నీటి కష్టాలు తీర్చాలని అలాగే వేదవతి ప్రాజెక్టును నిర్మించాలని మరి మరి వేడుకున్నట్లు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు వేసవిలో ఆలూరులో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూస్తామని తెలిపారన్నారు.

## కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్

## పథకాలను తక్షణమే అమలు చేయాలి




ఆదోని :: స్థానిక ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు అఖిల భారత రైతు కూలీ సంఘం ( ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు రాజు అధ్యక్షత వహించగా ముఖ్య వ్యక్తులుగా ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి సంవత్సరం రూ" 20,000/ లు పెట్టుబడి సాయం కింద వెంటనే ఇవ్వాలి, కౌలు రైతుల రక్షణ, సంక్షేమం కోసం తక్షణమే సమగ్ర కౌలు చట్టాన్ని చేయాలి. హంద్రీ-నీవా లైనింగ్ పనుల కొరకు విడుదల చేసిన జీవో 404,405 రద్దు చేసి వెంటనే లైనింగ్ పనులు ఆపాలి.ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు భూమి ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలి.ఇంటి నిర్మాణం కొరకు 5,00,000/- లు కేటాయించాలి. రైతులకు ఉరితాడుగా బిగించినటువంటి కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయక నల్ల చట్టాలను రద్దు చేసి రైతాంగ సమస్యలను పరిష్కరించాలని అన్నారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను అమలు చేసి సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను తక్షణమే అమలు చేయాలన్నారు.కానీ కేంద్ర ప్రభుత్వం నిత్యవసర ధరలను పెంచడమే కాకుండా గ్యాస్ పై 50 రూపాయలు పెంచి ప్రజలపై అధిక భారం మోపుతుంది అని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై సమస్యలు పరిష్కరించలేని పక్షంలో పెద్ద ఎత్తున రైతులను కలుపుకొని ఉద్యమానికి శ్రీకారం చుడుతామని అఖిల భారత రైతు కూలి సంఘంగా ) ఈ కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల నాయకులు హనుమంతు,మధిరే నాగరాజు, సౌరప్ప,నారాయణ,పి ఓ డబ్ల్యు మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మణి,మహాదేవమ్మ, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి వెంకప్ప,కుమార్, పి డి ఎస్ యు నాయకులు అఖండ,ప్రేమ్ కుమార్,రసూల్,చిన్న, తదితర రైతులు పాల్గొని మాట్లాడారు.

## కేంద్ర సహాయక శాఖ మంత్రి శ్రీనివాస వర్మకు ఘన

## స్వాగతం పలికిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



: రావులపాలెం : కేంద్రమంత్రి బీజేపీ వర్మకు ఘన స్వాగతం రాజమహేంద్రవరం వెళ్తున్న కేంద్ర సహాయక శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మకు మంగళవారం నాడు రావులపాలెంలోని టీ ఎస్ ఎన్ బి ఫంక్షన్ హాల్ వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఘన స్వాగతం పలికి సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆకుల రామకృష్ణ,టీడీపీ మండల అధ్యక్షులు గుత్తుల పట్టాభిరామారావు.బీజేపీ సీనియర్ నేతలు తమనంపూడి రామకృష్ణారెడ్డి,గోనెమడతల కనకరాజు.కొత్తపేట అసెంబ్లీ కన్వీనర్ అయినివల్లి సత్తిబాబు. కో.కన్వీనర్ గంధ్రోతు వీరగోవిందరావు.పాలూరి జయప్రకాష్ నారాయణ. సాధనాల శ్రీను, పడాల బుల్లి కొండారెడ్డి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల స్థాయి లో ప్రకృతి వ్యవసాయ ప్రణాళిక పై సమన్వయ సమావేశం.




ఆత్మకూరు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గంఆత్మకూరు మండలం స్థానిక కేంద్రంలోని వెలుగు ఆఫీస్ నందు వెలుగు సిబ్బంది వ్యవసాయ శాఖ అనుబంధ శాఖ సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక సమావేశము నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి ఆత్మకూరు డివిజన్ ఏ డీ ఏ ఆంజనేయ మండలం వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, వేలుగు సి సి లు, ఆర్ ఎస్ కె ఇన్చార్జి లు, వెలుగు వి ఓ ఓ బి లు, రైతులు మొదలైన వారికి అవగాహన కల్పించటం జరిగింది. ఈ సందర్భంగా ఏ డీ ఏ ఆంజనేయ గారు మాట్లాడుతూ రైతులు ప్రస్తుత వ్యవసాయంలో ఎక్కువగా రసాయనిక ఎరువులు మరియు పురుగు మందులు వినియోగిస్తున్నారని తద్వార ఆహార ధాన్యాలు, కూరగాయలు మరియు భూమి కలుషితం అవ్వడం వలన మానవాళి ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను మరల్చడానికి ఎంతో చేస్తుందని, గ్రామాల్లో ప్రతి రైతు ను కలిసి ప్రకృతి వ్యవసాయ గురించి తెలియచేసి అందరూ రైతులు కూడా 365 రోజులు తమ పొలాల్లో పంటలు ఉండేలా చూడాలని తద్వారా భూమిలో పోషకాలు పెరిగి పంటల దిగుబడి పెరుగుతుంది అని, రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందరూ కలిసి గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లాలని చెప్పడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో పండించిన పంటలను ఆహార పదార్థాలుగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటాము అన్నారు. ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు కొనుగులు చేసుకోవచ్చు అని, ప్రకృతి వ్యవసాయం లో ఉపయోగించే కషాయాలు, ఇతర ఇన్పుట్స్ రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని అలా అందుబాటులో ఉంటే చాలా మంది రైతులు ముందుకు వస్తారని చెప్పడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక మహిళా సంఘాలు మరియు ఆర్ ఎస్ కె ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకొని పోవాలని అలాగే గ్రామాల్లో ప్రతి రైతు కచ్చితంగా ప్రకృతి వ్యవసాయం చేయడానికి మన అందరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యం అని తెలుపడం జరిగింది. వ్యవసాయ శాఖ మరియు వెలుగు సిబ్బంది సహాయ సహకారాలతో ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకొని పోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది అని, పీ ఎమ్ డి ఎస్ పద్ధతిలో 25 నుండి 30 రకాల విత్తనాలు విత్తన గుళికలు చేయటం వల్ల కలిగే లాభాలు ఆడిసినల్ డీ పీ ఏం అబ్దుల్ సలాం వివరించటం జరిగింది. వ్యవసాయ శాఖ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు వెలుగు విఓఏల సమిష్టిగా రైతులకు అవగాహణ కార్యక్రమం నిర్వహించి ఖరీఫ్ 2025 ప్రణాళికను సిద్ధం చెయ్యాలని ఎక్కువ మంది రైతులు అధిక విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయం చేసేవిధంగా అవగావాణ కల్పించి అంతర పంటలు వెయ్యడం వలన కలిగే ఉపయోగాలు ఏటీఎంపద్ధతలు కూరగాయలు సాగుచేసే విధానంపి ఎం డి ఎస్ పద్దతిలో 365 రోజులు భూమిని కప్పి ఉంచే విధానం, నవధాన్యాల సాగు విధానం ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏ డీ ఏ ఆంజనేయ, మండల వ్యవస్థ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, హార్టికల్చర్ అధికారి చందన, ఎస్ ఆర్ పి నరేంద్ర గౌడ్, ఎన్ ఎఫ్ ఎ నాగరాజు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వ్యవసాయశాఖ ఆర్ ఎస్ కె సిబ్బంది, గ్రామ వ్యవసాయ

## కర్నూలు సర్వజన ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తాం..

### పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీ.జీ భరత్






కర్నూలు : కర్నూలు ప్రభుత్వ సర్వజన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కార్డియాలజీ విభాగంల లో క్రొత్త 2డి ఎకో కలర్ డాప్లర్ మిషన్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పాల్గొన్నారు. మంగళవారం ఉదయం కర్నూలు ప్రభుత్వ సర్వజన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి .భరత్ కార్డియాలజీ విభాగంలో 61 లక్షల రూపాయల ఖరీదు చేసే గుండె కు చెందిన సమస్యలను పసిగట్టే క్రొత్త 2డి ఎకో కలర్ డాప్లర్ మిషన్ ను ప్రారంభించారు. కార్డియాక్ క్యాత్ లాబ్ ను సందర్శించి అక్కడ ఉన్న సౌకర్యాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... ఈ 2డి ఎకో డాప్లర్ మిషన్ వలన ఒక నెల వయసు ఉన్న శిశువుకు ఉన్న గుండె సంబంధిత సమస్యలను కనుగొనే అవకాశం ఉంటుందని, దీనివలన చాలా ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. ఇక్కడ ప్రజలకు అవసరమైన చాలా వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మన రాష్ట్రానికి ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ సరికొత్త వైద్య పరికరాలను ఈ ఆసుపత్రికి సమకూర్చుకుంటూ 2029 సంవత్సరం నాటికి కర్నూలు సర్వజన ఆసుపత్రిని పూర్తిస్థాయి కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రిని అభివృద్ధి చేస్తాం అని తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాకు ముఖ్య ఆస్పత్రి గా ఉన్న కర్నూలు సర్వజన ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి గా అభివృద్ధి చేయటనికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లు ప్రత్యేకంగా ఒక విజన్ పెట్టుకుని కృషి చేస్తున్నారని మంత్రి తెలియజేశారు. ఈనెల 19వ తారీఖున ఆరోగ్యశాఖ మంత్రి కర్నూలు క్యాన్సర్ ఆసుపత్రిని సందర్శిస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో ఉన్న మిషన్ 15 సంవత్సరాల వయసు గల వారికి ఉపయోగపడేదని, ఈ మిషన్ నెలలోపు పిల్లల ను కూడా పరీక్షించడానికి ఉపయోగపడుతుందని , మంత్రిగారి సహకారంతో ఆసుపత్రిని ఇంకా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ ఈ మిషన్ వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని గుండెలో వాల్వులు మార్చే దానికి కూడా ఉపయోగపడుతుందని తెలియజేశారు. కార్డియాలజీ విభాగపు హెడ్, ప్రొఫెసర్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ మిషన్ మెడికల్ కాలేజ్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా 61 లక్ష రూపాయల వెచ్చించి కొనడం జరిగిందని,దీని వలన చిన్నపిల్లల గుండె సంబంధిత అన్ని పరీక్షలు మనము ఇక్కడే చేసుకునే అవకాశం ఉంది అని తెలిపారు. ఈ సమావేశానికి ఆస్పత్రి సూపరింటెండెంట్, డాక్టర్ వెంకటేశ్వర్లు, కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, కార్డియాలజీ విభాగ హెడ్,ప్రొఫెసర్ డాక్టర్ చంద్రశేఖర్, డిప్యూటీ సూపరిం టెండెంట్, డాక్టర్ శ్రీరాములు, డా.సీతారామయ్య, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ, డాక్టర్.వెంకటేశ్వరరావు,

## హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ప్రాజెక్ట్ కు రూ. 3,240 కోట్ల బడ్జెట్ కేటాయింపు

### రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడులి



కర్నూలు : జూన్ 10 వ తేది నాటికి హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు పనులు పూర్తి చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హంద్రీ నీవా ప్రాజెక్ట్ ఇంజనీర్లను, ఏజెన్సీ లను అధికారులను ఆదేశించారు.. మంగళవారం పత్తికొండ సమీపంలో 119 కి .మీ నుండి 114 కి. మీ వరకు హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు పనులను మంత్రి పరిశీలించారు. అనంతరం పనుల పురోగతి పై అధికారులు, ఏజెన్సీ ల ప్రతినిధులతో మంత్రి సమీక్ష నిర్వహించారు... ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ప్రాజెక్ట్ అత్యంత కీలకమైన ప్రాజెక్ట్ అన్నారు.. ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఈ ప్రాజెక్ట్ ను ప్రారంభించారన్నారు.. 2014 – 19 లో నారా చంద్రబాబు నాయుడు 5 వేల కోట్ల రూపాయల నిధుల ను హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ప్రాజెక్ట్ కి నిధులు కేటాయించారన్నారు.. 2019 సంవత్సరంలో ప్రభుత్వం మారడంతో వారు కనీసం 500 కోట్ల రూపాయలు ఖర్చు కూడా పెట్టలేదన్నారు... అధికారంలోకి వచ్చిన వెంటనే అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టు లలో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ కూడా ఒకటిగా చేర్చడం జరిగిందన్నారు ... మొన్న బడ్జెట్ కేటాయింపుల్లో కూడా ఏ ప్రాజెక్ట్ కి కేటాయించని విధంగా 3 వేల 240 కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించడం జరిగిందన్నారు...గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన కరెంట్ బకాయిలు కూడా ఈ ప్రభుత్వమే క్లియర్ చేసే విధంగా బడ్జెట్ లో నిధులను కేటాయించడం జరిగిందన్నారు... హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ విస్తరణ పనులను ఏప్రిల్, మే నెలలో మాత్రమే పూర్తి చేయాల్సి ఉంటుందని, తదుపరి జూన్ మాసంలో వర్షాలు కురుస్తాయన్నారు... అందువల్ల పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు గాను 9 ప్యాకేజీ లుగా విభజించడం జరిగిందన్నారు... 0 నుండి 88 కిలోమీటర్ల వరకు 1 ప్యాకేజ్, 88 నుండి 216 కిలోమీటర్ల వరకు 1 ప్యాకేజ్, 216 నుండి 400 కిలోమీటర్ల వరకు 5 ప్యాకేజ్లు, పుంగనూరు బ్రాంచ్ కెనాల్ 0 నుండి 75 కిలోమీటర్ల వరకు 2 ప్యాకేజ్ లు మొత్తం 9 ప్యాకేజీ లుగా విభజించి పనులను త్వరితగతిన అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే ఈ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి నీరు అందించాలనదే రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశ్యం అన్నారు...పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారుల మీద, ఏజెన్సీ ల మీద ఉందన్నారు... ఈ అంశం పై రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు 10 రోజులకు ఒకసారి సెక్రటేరియట్ లో సమీక్ష నిర్వహిస్తున్నారన్నారు... అదే విధంగా తాము కూడా ప్రతి వారం అధికారులతో నిత్యం సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు.. 2025 సంవత్సరం జూన్ 10వ తేది నాటికి హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ పనులు పూర్తి చేయాలని ర ముఖ్యమంత్రి నిర్దేశించారని, అందువల్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పనులను పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.... ప్యాకేజీ ల వారీగా ఇంజనీర్లు, ఏజెన్సీ ప్రతినిధులతో మంత్రి సమీక్షించారు.. త్వరితగతిన ఎర్త్ వర్క్ పూర్తిచేసి లైనింగ్ పనులను ప్రారంభించాలని మంత్రి ఇంజనీర్లను, ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు.. తగినన్ని యంత్రాలను ఏర్పాటుచేసి పనులు వేగంగా అయ్యేలా చూడాలన్నారు..తగిన బడ్జెట్ కేటాయించాం..ముఖ్యమంత్రి త్వరగా పూర్తి చేయాలని తాపత్రయ పడుతున్నారు.. పనులు చేయడంలో జాప్యం చేస్తే ఎలా.. నిర్లక్ష్యం ఉండకూడదని మంత్రి అధికారులను హెచ్చరించారు.. .. ఏవైనా పర్మిషన్ లకు సంబంధించి సమస్యలు తన దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి అధికారులకు సూచించారు..మరో వారంలో మళ్లీ ఈ అంశంపై సమీక్ష నిర్వహిస్తామని, అంతలోపు గణనీయంగా ప్రోగ్రెస్ చూపించాలని మంత్రి అధికారులను ఆదేశించారు..జూన్ 10 లోపు పనులను పూర్తి చేసి కాలువ ద్వారా 3850 క్యూసెక్కుల నీటిని ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.. కార్యక్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ.శ్యామ్ బాబు, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, పత్తికొండ ఆర్డీఓ భరత్, ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు, హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ చీఫ్ ఇంజనీర్ నాగరాజు, , వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, టిడిపి జిల్లా

## రాయలసీమ జిల్లాలకు జీవనాడి హంద్రీ నీవా ప్రాజెక్టు

హంద్రీ నీవా జాప్యానికి సైకో జగన్ కారణం

గాలేరు-నగరి కెనాల్ పై నాడు నోరు

మెదపనివారు నేడు ప్రశ్నిస్తున్నారు

2025 జూన్ కల్లా హంద్రీనీవ మొదటి దశ పనులు పూర్తి

చేస్తాము :- జలవనరుల శాఖ

మంత్రి నిమ్మల రామానాయుడు



ఏప్రిల్ 08, పత్తికొండ :- రాయలసీమ జిల్లాలకు జీవనాడి హంద్రీ నీవా ప్రాజెక్టు అని, దానిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళవారం పత్తికొండ నియోజకవర్గంలొ జరుగుతున్న హంద్రీనీవా ప్రాజెక్టు విస్తీర్ణ పనులను పరిశీలించేందుకు ఆయన పత్తికొండ కి విచ్చేసారు. ఈ సందర్బంగా పత్తికొండ ఎమ్మెల్యే కేయి శ్యాంకుమార్, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిక్కారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన కి ఘనంగా స్వాగతం పలికారు. పత్తికొండ మండలం దూదేకొండ గ్రామ సమీపంలో జరుగుతున్న హంద్రీనీవా ప్రాజెక్టు విస్తీర్ణ పనులను ఆయన ఎమ్మెల్యేలు కేయి శ్యాంకుమార్, బొగ్గుల దస్తగిరి, జలవనరుల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన విలేఖరులతొ సమావేశం అయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ హంద్రీనీవా ప్రాజెక్ట్ అసంపూర్తిగా మిగిపోవడానికి మాజీ ముఖ్యమంత్రి సైకో జగన్ అని తెలిపారు. సైకో జగన్ రివర్స్ టెండరింగ్ తొ ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయాయన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ మొదటి తెలుగుదేశం ప్రభుత్వం ఇరిగేషన్ కు 71 వేల కోట్లు కేటాయించిందని, వైకాపా ప్రభుత్వం కేవలం 22 వేల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. మా ప్రభుత్వం బడ్జెట్ లో 9.63 శాతం నిధులు సాగునీటి రంగానికి ఖర్చు చేస్తే, వైకాపా ప్రభుత్వం 2.3 శాతం మాత్రమే ఖర్చు చేసిందన్నారు. 2014 -19 తెదేపా పాలనలో హంద్రీనీవాకు 4000 కోట్లు ఖర్చు పెడితే, 2019 - 2024 వైకాపా పాలనలో కేవలం రూ.500 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకు తెదేపా ప్రభుత్వంలో 5ఏళ్ళలో 12,411 కోట్లు ఖర్చు చేస్తే, వైకాపా ప్రభుత్వం రూ.2011 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని ఆయన తెలిపారు. గత మా ప్రభుత్వం హాయాంలో హంద్రీనీవా ఫేజ్-1 లో 84 శాతం పనులు జరిగితే, ఫేజ్-2లో 75 శాతం పనులు జరిగాయని, వైకాపా ప్రభుత్వం 2020 జూన్ నాటికి హంద్రీనీవా పూర్తి చేస్తామని ప్రగల్బాలు పలికిన సైకో జగన్ తట్ట మట్టి కూడా తీయలేదన్నారు. హంద్రీ నీవా కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన 3850 క్యూసెక్కులు సామర్థ్యం ఉన్న మోటార్లను కూడా గత వైకాపా ప్రభుత్వం పూర్తిగా వాడుకోలేక పోయిందని, కరెంటు బిల్లులు కూడా చెల్లించకుండా బకాయులు పెట్టిందన్నారు. ఈ ఏడాది బడ్జెట్లో అత్యధికంగా హంద్రీనీవాకు రూ. 3243 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేటాయించారని, 2025 జూన్ కల్లా హంద్రీనీవ మొదటి దశ పనులు పూర్తి చెయ్యాలనే లక్ష్యంతొ సిఎం చంద్రబాబు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. వైకాపా నేతలకు హంద్రీనీవా పై మాట్లాడే అర్హత ఎక్కడుందిని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొల్లపల్లి రిజర్వాయర్ కు నీటిని తరలించబట్టే, అక్కడ కియా పరిశ్రమ వచ్చిందని గుర్తు చేశారు. గండికోట ప్రాజెక్టు కోసం భూసేకరణ చేసి, పులివెందులకు నీళ్ళిచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ కు కృష్ణా, గోదావరి జలాలు తరలించి, రతనాల సీమగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. 2021 జగన్ ముఖ్యమంత్రిగా హంద్రీనీవా లైనింగ్ కు టెండర్లు పిలుస్తూ జీవో ఇచ్చినప్పుడు, గాలేరు-నగరి కెనాల్ కు లైనింగ్ చేసినప్పుడు నోరుమెదపని వైకాపా మేధావులు, నాయకులు ఇప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారని ఆయన ప్రశ్నించారు. గండికోట నుంచి పైపుల ద్వారా చిత్తూరు జిల్లా గాలేరు - నగరి కి నీరు తరలించాలని పని చేశారు. దీని వల్ల భూగర్భ జలాల సమస్య వస్తుందని వైకాపా నాయకులకు అప్పుడు తెలియదా? ఇప్పుడెందుకు ప్రశ్నిస్తున్నారని అన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతుంటే పులివెందుల ఫ్యాక్షనిస్టు ప్రాంతాలు, జిల్లాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆయన ఆరోపించారు. రాయలసీమ జిల్లాలకు ఏ ముఖ్యమంత్రి చేయనంత ద్రోహం,అన్యాయం సైకో జగన్ చేశాడన్నారు. రాయలసీమ జిల్లాల కరువు తీర్చడానికి నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా ప్రాజెక్టులను ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించాడని తెలిపారు.

### నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్

ప్రారంభించిన ప్రాజెక్టులను పూర్తి చేయాలనే లక్ష్యం తొ నేటి



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నాడని ఆయన తెలిపారు. మొదటి దశలో హంద్రీనీవా పంపింగ్ సామర్థ్యం పెంచడంతో పాటు, పంపులను పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు వీలుగా, మెయిన్ కెనాల్ విస్తరణ, లైనింగ్ పూర్తి చేసి, ప్రాజెక్టు కింద ఉన్న చివరి ఎకరం వరకు నీరందించేలా శరవేగంగా పనులు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు. మంత్రి పర్యటన లొ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ డియస్పి వెంకటరామయ్య ఆధ్వర్యంలో పత్తికొండ అర్బన్, రూరల్ సీఐ లు జయన్న, పులిశేఖర్ గౌడ్, ఆస్పరి సీఐ మస్తాన్ వలి లు, మద్దికేర, జొన్నగిరి, తుగ్గలి, పత్తికొండ యస్ఐ లు, పోలీసులు గట్టి బందొబస్తు ఏర్పాటు చేశారు.

## ఆశా కార్యకర్త ఎం.విమలను విధుల్లోకి తీసుకోవాలి .



ఆత్మకూరు : ఆత్మకూరు: బండి ఆత్మకూరు పీ హెచ్ సి కొత్తపల్లి గ్రామ ఆశా కార్యకర్త ఎం విమలను అన్యాయంగా అక్రమంగా రాజకీయ ఒత్తిళ్లతో తొలగించారని, వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు భారతి, శాంతి లు అన్నారు. మంగళవారం బండి ఆత్మకూరు పీహెచ్సీ కొత్తపల్లి గ్రామ ఆశా కార్యకర్త ఎం విమలను విధుల్లోకి తీసుకోవాలని పట్టణంలో వైద్యాదికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎం.విమల 2003 వ సంవత్సరం మే నెల 16వ తేదీన డ్యూటీలో జాయిన్ అయిందని, నాటినుండి నేటి వరకు గ్రామంలో గర్భవతులు, బాలింతలు, పిల్లలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు చేస్తున్నారు. రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వారి నాయకులు ఉద్యోగాలు తమ వారికి ఇప్పించుకోవాలని స్వార్ధంతో చిన్న ఉద్యోగుల పైన కక్ష కట్టి అక్రమంగా తొలగిస్తున్నారన్నారు. అందులో భాగంగా కొత్తపల్లి గ్రామంలో ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న ఎం విమలను తొలగించాలని వి హెచ్ ఎస్ ఎన్ సి కమిటీ సమావేశం జరిపి ఏకగ్రీవంగా ఏం విమలను తొలగిస్తున్నామని తీర్మానం చేసి బండి ఆత్మకూరు పిహెచ్సి డాక్టర్ పై రాజకీయ ఒత్తిడి తెచ్చి ఆశా కార్యకర్త ఎం విమలను తొలగించారన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగి అన్యాయంగా ఆశా కార్యకర్త ఎం విమలను తొలగించిన వారి పై చర్యలు తీసుకోవాలన్నారు. ఆశా కార్యకర్తను వెంటనే విధులకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధుల్లోకి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు లింగమ్మ, సుజాత బాయి, హసీన, వెంకటేశ్వరమ్మ, రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం. గ్యాస్.ధరలు ఉపసంస్కరించుకోవాలి



శ్రీశైలం శ్రీశైల నియోజవర్గం. లోస్థానిక కార్యాలయంలో టి యు సి ఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత గ్యాస్ పేరు ప్రజలకు ఇచ్చి. అదనంగా సిలిండర్ కి 50 రూపాయలు పెంచడమే కాకుండా భారీగా ధరలు పెంచుతున్నారని. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ బండపై రూ " 50 పెంచి ప్రజలపై భారం మోపడాన్ని ఖండిస్తూ. ప్రజలపై ధరల బాలాన్ని తగ్గించాలని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను టి యు సి యు డిమాండ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలోస్థానిక నాయకులు వై శీను పి మల్లికార్జున కే వెంకటేశం ఎస్కే షేక్షావలి వెంకటేశ్వర్లు. బాబు సమద్ అచ్చమ్మ.మల్లమ్మ శివాని తదితరులు పాల్గొన్నారు

## 2600 లీటర్ల నాటు సారా బెల్లం ఊటను
## ధ్వంసం చేసిన ఎక్సేంజ్ పోలీసులు.





ఆత్మకూరు ఏప్రిల్ 08. రాజశ్రీ ప్రొహిబిషన్ మరియ ఎక్సైజ్ సుపెరింటెండెంటు నంద్యాల వారు ఎస్ రవి కుమార్ వారి ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ మరియ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆత్మకూర్ మరియ వారి సిబ్బంది తో కలసి ఆత్మకూర్ మండలం ఇందరేశ్వరగూడెం కు సుమారు 4 కిలోమీటర్లు దూరం లో గల ఆటవిప్రాతం నందు సుమారు 2600లీటర్స్ నాటు సారా తయారీకి పనికివచ్చు బెల్లం ఊటను ద్వంసం చేసి ఇద్దరు వ్యక్తులపై కసు నమోదు చయడమైనది. తదుపరి ఎవ్వరైన నాటు సారా, అమ్మడం, తయ్యారు చేయడం, రవాణా చేయడం చేస్తే కచ్చితంగా చట్టపరంగా కఠిన చర్యలు తెసుకోబడుతాయి. సదరు సమాచారం ఇవ్వడం కొరకు 14405 టోల్ ఫ్రీ నెంబర్ . సమాచారం ఇవ్వగలరు. 9440902585, 9177299067, 8328307774. పై దాడులలో పాల్గొనిన సిబ్బందిసీఐ జగదీష్. హెచ్ సి. జి రాజు. ఈసీ. బదుల్ల. రామచంద్రుడు. ఇట్లు ప్రొహిబిషన్ మరియ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆత్మకూర్.

## దోచుకు న్నారు దాచుకున్నారు

### – తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య



గుంటూరు : : బస్టాండ్ దగ్గర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్టి రామారావు 9 ఎకరాల 16 సెంట్లు ఇవ్వటం జరిగినది దాన్ని డెవలప్మెంట్ చేసుకొని అభివృద్ధి చెందాలని అప్పుడు ఇవ్వటం జరిగినది, దానిలో కళ్యాణ మండపం అపకారములు మండపం కట్టారు దాని మీద వచ్చే ఇన్కమ్ గత 35 సంవత్సరాలుగా బకాసురులు తిన్నట్టు తింటున్నారు, దానికి డెవలప్మెంట్ లేదు ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నశిర్ అహ్మద్ ఒక కమిటీ వేసి మండపాన్ని అపకరమల సత్యాన్ని అభివృద్ధి చేయాలని చెప్పడం జరిగినది 35 సంవత్సరాలు వేల కోట్లు దోచుకున్న దాచుకున్న దుర్మార్గులు, ఎవరు ఆక్రమించుకుంటున్నారు నీకు దమ్ము ధైర్యం ఉంటే నిరూపించాలి, మీరు దోచుకోవటానికి దాచుకోవటానికి చాలదని ఈరోజు కోర్టులో పిటిషన్ స్టే తేవటం జరిగింది ఆ కమిటీ వారిని ఇబ్బంది పెట్టడం తప్ప రెండో పనే లేదు ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కులాల వారిగా ఎన్నో కమిటీలు ఏర్పాటు చేశారు, కానీ మన కులం అంత దౌర్భాగ్యం కులం ఎవరూ లేరు ఏ కులము లేదు, ముఖ్యమంత్రిలు మారారు ఎమ్మెల్యేలు మారారు ట్రస్ట్ బోర్డు నెంబర్లు మారారు వాళ్లకు లేని ఇబ్బంది మన కులానికి వచ్చింది, ఏంటి గత35 సంవత్సరాలు ఆ సత్రాల్లో పందికొక్కులు తిన్నట్టు తిని అందరూ కలిసి మళ్ళీ స్టే తేవటం ఈ దుర్మార్గం వయసు మీద పడుతున్న కాని బుద్ధి రావట్లేదని లక్ష్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు పేపర్ స్టేట్మెంట్లు ఇచ్చినంత మాత్రాన ఏమైంది కోర్టుకేసినంత మాత్రాన ఏమైంది పోలీసు కేసు పెడితే ఏమైద్ది మీరు ఏమి చేయలేరు ఆలోచించుకోండి ఎవరు శాశ్వతం కాదు ఉన్నన్నాళ్లు మంచి అనిపించుకోవాలి ఆ సంఘం వారు 35 సంవత్సరాలు కళ్యాణ మండపంలో అపక్రమలు లో వచ్చిన డబ్బులు పందికొక్కుల్లాగా తిని అభివృద్ధి లేకుండా మా సంఘం వచ్చి మూడు నెలలు అవుతుంది, మేము తీసుకున్నాక కరెంటు బలుపులు కొత్త వేసాము కొత్త ఫ్యాన్ వేసాము బాత్రూంకు డోర్లు బిగించాము ఇలా అనేక రకాలుగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో మేము కార్యక్రమా

## యానాదివెట్టు లో గ్రామసభ (రికార్డుల పరిశీలన)

### గూడల వారి పాలెం, సాతం బేడు లో పైలట్ విలేజ్ రి సర్వే.



ఏప్రిల్ 8: వరదయ్య పాలెం :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే ప్రాజెక్టు కార్యక్రమము ను మంగళవారం వరదయ్యపాలెం మండలంలోని యానాది పెట్టు, లో గ్రామ సభ (రికార్డుల పరిశీలన) కార్యక్రమం తహసీల్దార్ రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగింది, తరువాత గూడలవారి పాలెం లో పైలట్ ప్రాజెక్టు కార్యక్రమం,ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమను ను గూడల వారి పాలెం సర్పంచ్ చంద్రా రెడ్డి, రైతుల ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమం కు తహసీల్దార్ రాజశేఖర్, సూళ్లూరుపేట డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ బి ప్రసాద్ రావు, మండల భూ సర్వేఅధికారి వెంకటరమణయ్య, ప్రాజెక్టు రీ సర్వే పై ప్రజలకు అవగాహన కల్పించారు . రీ సర్వే ద్వారా భూ వివాదాలకు తెరపడుతుందని, భూతగాదాలను రూపుమాపచ్చని, నిక్కచ్చి కొలతలతో హద్దులు గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు చలపతి, మాధవి, గ్రామ సర్వేర్లు రూప్ చందు, హరీష్, మునస్వామి, మణి కండ, దొరస్వామి,హేమంత్, ఉదయ్, చందు, జయ సాయి, బాల ముంచంద్రా రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విభజించి పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం



కర్నూలు : :గత కొద్ది రోజులుగా దేశంలో చూస్తున్న పరిణామాలు చూస్తుంటే దేశంలో ప్రజలకు మత కలహాలను రెచ్చగొట్టి హిందువులను వేరుగా, క్రిస్టియన్ వేరుగా ముస్లింలు వేరుగా విభజించి పాలించే విధంగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందనీ కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష అభిప్రాయపడ్డారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిలాని భాషా గారు మాట్లాడుతూ ప్రజలు కలిసికట్టుగా ఉంటే చూడలేక ఎన్నికల్లో ఓటు బ్యాంకు కోసం ముస్లింల మీద మేము అరాచకాలు చేస్తాం అంటే హిందువులు అంత ఏకమవుతారని మాకు హిందువుల ఓట్లు మాత్రమే కావాలి అని మాకు దళితుల ఓట్లు కానీ ముస్లింల ఓట్లు కానీ మాకు అవసరం లేదనీ ముస్లిం మైనారిటీలు తక్కువ సంఖ్యలో ఉన్నారు అనే విధంగా బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు పరిణామాలు చూస్తుంటే ముస్లిం మైనారిటీలకు భారతదేశంలో రక్షణ లేదు అని అర్థమవుతుందనీ 60 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పాలనలో ఈ దేశంలో అన్ని కులాల మతాలు ప్రశాంతంగా సుఖ సంతోషాలతో ఉన్నారనీ ఈరోజు అభద్రతభావంతో ఏమి జరుగుతుందో దేవాలయాలు, మసీదులు ఏమవుతాయో, చర్చిలకు ఎటువంటి రక్షణ లేదే దీని వెనుక ప్రజలంతా ఆలోచన చేసి విధంగా వారి ఆలోచనలను డైవర్ట్ చేస్తున్నారు. ఈరోజు ఇది గమనించిన తరువాత కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టిన తర్వాత కూడా ముస్లిం సోదరుల మధ్యలోనే కూటమి ప్రభుత్వం కొంతమంది ముస్లింలతో వక్ఫ్ బోర్డ్ బిల్లులకు అనుకూలంగా మాట్లాడిస్తున్నారు. కొంతమంది ముస్లిం సోదరులు వైయస్సార్ సి పి నుంచి దొంగ వ్యాఖ్యలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ముస్లింలు మాత్రమే బిల్లుకు వ్యతిరేకంగా ప్రయత్నాలు చేపట్టడం నిరసనలు చేపట్టడం చేస్తున్నారు. అయ్యా జగన్మోహన్ రెడ్డి పార్లమెంట్లో మీరు తీసుకున్న నిర్ణయాలు ఏంటి లోక్సభలో వ్యతిరేకంగా ఓటు వేసి రాజ్యసభలో వాళ్లకు అనుకూలంగా ఓటు వేస్తారా అంటే లోక్ సభ లో మీకు ఎలాగో పర్సంటేజ్ ఉంది మా అవసరం లేదు అని, ఒప్పందం చేసుకొని రాజ్యసభలో మీకు తక్కువ సంఖ్య ఉంది కాబట్టి మీకు సహాయం చేస్తాం అని మాపై కేసులు లేకుండా చేయండి అని మమ్మల్ని ఇబ్బంది పెట్టకండి ఇప్పటికే కూటమి ప్రభుత్వం రోజుకు ఒకరిని మమ్మల్ని జైలుకు పంపుతున్నారని మా మనుగడ కష్టంగా ఉంది ఆంధ్ర రాష్ట్రంలో మాపై జాలి తలచండి అని ఇన్ డైరెక్ట్ గా చూపు తున్నారా మీరు బిజెపి ప్రభుత్వానికి భయపడి అయ్యా జగన్మోహన్ రెడ్డి ఇంత నీచమైన రాజకీయం చేయాల్సిన అవసరం ఏముంది దయచేసి మారండి ముస్లింలు అంతా ఒకటి ఈ దేశంలో ఎవరైనా వక్స్ బోర్డ్ గురించి వ్యతిరేకంగానే మాట్లాడుతారు. ఎవరో మీకు అనుకూలంగా మీరు ఇచ్చే పదవులు మీరు ఇచ్చే డబ్బులకు ఆశపడి కొంతమంది మీకు అనుకూలంగా మాట్లాడిండొచ్చు కానీ ఏ ముస్లిం సోదరుడు కానీ ఎన్ ఆర్ సి, సి ఈ ఈ, ఆర్టికల్ 370 అయితే నేమి ఈరోజు జరుగుతున్న వక్స్ బోర్డ్ అయితేనేమి మాకు ఈ దేశ సంపదలను కొల్లగొట్టే ప్రయత్నాలు చేస్తూ దాంట్లో ప్రజలకు 1% ,2% ఎర్రలు వేస్తూ రెండు రూపాయలకు కిలో బియ్యం అని, అమ్మ ఒడి అని రైతు బంధువు అని నిరుద్యోగ సమస్యలను ఆలోచించకుండా మహిళలకు ఉపాధి రక్షణ లేకుండా బిజినెస్లను డెవలప్ కాకుండా జిడిపి తగ్గుతుంది దాని గురించి ఆలోచించ కుండా ఈ దేశంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. ప్రజలు అల్లాడి పోతున్నారు సమస్యల గురించి ఆలోచించకుండా మమ్మల్ని మసీదుల చుట్టూ, దేవాలయాలు చుట్టూ, చర్చిల చుట్టూ మా ఆలోచన డైవర్ట్ చేసుకుంటూ రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసం అని ఈ సభాముఖంగా అడుగుతున్నాం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చెప్పారు ఈ దేశంలో ముస్లిమ్స్ బై ఛాన్స్ బై ఛాయిస్ అని మీ అంతా ఇష్టపడే ఉన్నా ఇక్కడ మీరు ముస్లింలను క్రిస్టియన్లను ఈ విధంగా ఈ దేశం నుండి పారద్రోలాలని చూస్తున్నారా ఇదేనా మీరు చేయాల్సింది మేము అంతా ఐక్యతతోనే ఉన్నాం కదా మా మధ్య ఎందుకు చిచ్చులు పెడుతున్నారు. వారికి మాకు సరిప మీరు ఎందుకు మా మధ్యలో లేని ఆలోచన తెచ్చి మా మధ్య గొడవలు సృష్టించి ప్రయత్నం చేయాలి అని రెచ్చగొట్టే విధంగా చేసి ఇది ఎంతవరకు సబబు ముస్లిం సమాజం ఎప్పటికీ క్షమించదు అని జిలాని భాష అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ అనంత రత్నం మాదిగ ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఓబీసీ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, కాంగ్రెస్ నాయకులు ఈ లాజరస్, అబ్దుల్ హై, షేక్ మాలిక్, ఆర్ ప్రతాప్, వశీ భాష మొదలగువారు పాల్గొన్నారు.

## 30లక్షల వ్యయంతో గండబోయినపల్లిలో
## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన నల్లారి.



పీలేరు : వాల్మీకిపురం మండలం గండబోయినపల్లి గ్రామం కొండకిందమేకలవారిపల్లి లో సీసీ రోడ్డు పది లక్షల వ్యయంతో మంగళవారం ప్రారంభించిన పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి. మంగళవారం సాయంత్రం మేకలవారిపల్లి గ్రామానికి చేరుకోగానే ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి గండ బోయినపల్లి టిడిపి సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి మేకలవారిపల్లి గ్రామస్తులు బాణాసంచా కాలుస్తూ డప్పు వైద్యాలు డిజె సౌండ్ తో ఘన స్వాగతం పలికి బొకేలు శాలువాల తో సన్మానించారు. అనంతరం సీసీ రోడ్డు శిలాఫలకానికి కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



మాట్లాడుతూ గండబోయినపల్లి గ్రామపంచాయతీకి 30 లక్షల అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం జరిగిందని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీలను అమలుచేస్తామని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో1000 రూపాయలు వున్నా పెన్షన్ను 4000 రూపాయలు, అనారోగ్యముండే వారికి 6000 రూపాయలు 10000 రూపాయలు పెంచిన ఘనత తెలుగుదేశం ఉమ్మడి కూటమి ప్రభుత్వముదని మేకలవారిపల్లికి 10 లక్షల రూపాయితో సిసి రోడ్డు మంజూరు చేయడం జరిగిందని మిగతా అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఒక గంటబోయినపల్లి గ్రామపంచాయతీ 30 లక్షలు నిధులు మంజూరు చేశామని, కూటమి ప్రభుత్వాన్ని దృష్టిలో పెట్టుకొని రాబోయే ఎలక్షన్లో లోకల్ టిడిపి కూటమి ప్రభుత్వం బలపరిచిన వారిని గెలిపించాలని మరొకసారి ప్రతిపక్షాన్ని గెలిపించి పొరపాటు చేయొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు అడిగిన అంగన్వాడి మంచినీటి సౌకర్యాన్ని మురికినీటి కాలువలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిపురం మాజీ మార్కెటింగ్ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి, శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి రమేష్ సర్పంచి గుర్రప్ప, బాలు సురేందర్ కుమార్ రెడ్డప్ప వసంత కదిరప్ప జనార్దన్ రెడ్డి అధికారులు ఎంపీడీవో మనోహర్ రాజు, సీనియర్ అసిస్టెంట్ మధుసూదన్ సిబ్బంది, ఎస్సై శ్రీహరి గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి అధికారులందరూ ప్రజలకు సేవ

**కోటమంగాపురం, వగత్తూరు లో సిమెంట్ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిమూలం..!!**
**రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ..!!**
**గృహ నిర్మాణదారులకు ప్రొవిజన్ సర్టిఫికెట్లు పంపిణీ..!!**
**వగతూరు లో ఎమ్మెల్యే ఆదిమూలం కు పార్టీ నేత రమేష్ నేతృత్వంలో ఘన స్వాగతం ఘన సన్మానం**





కెవిబిపురం రాష్ట్ర ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ప్రభుత్వ ఉద్యోగులు పేదలకు పనిచేయడంలో నిమగ్నం అవ్వాలని సత్యవేడు నియోజకవర్గ శాసనసభ్యులు కోనేటి ఆదివారం తెలిపారు. మంగళవారం కేవీబీ పురం మండలంలోని కోటమంగాపురం, వగతురు పంచాయతీల్లో సిమెంట్ రోడ్డు పూర్తయిన నేపథ్యంలో ఎమ్మెల్యే ఆదిమూలం నేతలతో అధికారులతో కలిసి ప్రారంభించారు. కోటమంగాపురం లో పది లక్షల రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణం కాగా వగతూరు లో 22 లక్షల రూపాయల వ్యయంతో నిర్మితమైన సిమెంట్ రోడ్డు ను ఎమ్మెల్యే ఆదిమూలం ప్రారంభించారు. కోటమంగాపురం లో నిరుపేదలు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రొవిజన్ సర్టిఫికెట్లను అదేవిధంగా వగ తురు లోను ఇంటి నిర్మాణాలకు ప్రొవిజన్ సర్టిఫికెట్లు లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆదిమూలం నేతలతో అధికారులతో కలిసి అందించారు. అదేవిధంగా రైతులకు వ్యవసాయ పరికరాలు అందించారు ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ దళిత నేత డాక్టర్ రమేష్ నేతృత్వంలో ఎమ్మెల్యే ఆదిమూలం కు ఘన స్వాగతం లభించింది అదేవిధంగా గజమాలతో సత్కరించారు పార్టీ సీనియర్ నేత గోపాల్ ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా పరామర్శించారు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో అధికారులు ప్రజలకు సేవ చేయడంలో నిమగ్నం అవ్వాలని కోరారు. ప్రజాసేవ చేయడానికి మంచి అవకాశం అని అందువలన దీని దృష్టిలో ఉంచుకొని ప్రజలను ఇబ్బంది పెట్టకుండా వారికి కావలసిన సర్టిఫికెట్లు వారికి కావలసిన సంక్షేమ పథకాలు అందించడంలో కె వి బి పురం మండలంలోని అధికారులు అందరూ ముందు వరుసలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు మాజీ జెడ్పిటిసి శ్రీహరి యాదవ్ నాగరాజు నాయుడు తిరుపతి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి సురేష్ రెడ్డి నాగరాజు రెడ్డి గోపి యాదవ్ మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం జనసేన పార్టీ మండల అధ్యక్షులు థామస్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బాబు యాదవ్ ప్రొఫెసర్ రమేష్ సోషల్ మీడియా కె వి బి పురం మండల అధ్యక్షులు నీరు వాయి ప్రవీణ్ కుమార్ మాజీ సర్పంచి వెంకటేష్ మండల తహసిల్దార్

## సుడిగాలి తనిఖీలు చేసిన ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్

### విజయ్ ప్రతాప్ రెడ్డి



ఆలూరు : ఆలూరు, దేవనకొండ మండలాల్లో సుడిగాలి తనిఖీలు నిర్వహించిన ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి. అంగన్వాడీ సెంటర్లు ,రేషన్ బియ్యం దుకాణాలు, కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసి భోజన వసతులను గురించి విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు.మొలగవల్లి గ్రామం లో ఎండియు వాహనాన్ని తనిఖీ చేసి, రేషన్ డీలర్లు కరెక్టుగా బియ్యం, ఇతర సరుకులు ఇస్తున్నారా అంటూ మహిళలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హత్తి బెళగల్ రోడ్డులోని ఎస్టీ హాస్టల్, అరికెర రోడ్ లోని బీసీ హాస్టల్ ను తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ వార్డెన్లకు విద్యార్థులకు సరియైన పౌష్టిక ఆహారం అందించాలని లేని ఎడల మీపై చర్యలు తీసుకుంటామని ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ విజయ్ ప్రతాప్ రెడ్డి హాస్టల్ వార్డెన్ లను హెచ్చరించారు.

## ఘనంగా రాతి దూలం రావడం పోటీలు



ఉరవకొండ మండలం ఉదయ గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి నూతన రథోత్సవం సందర్భంగా గ్రామంలోని మంగళవారం గ్రామస్తులు రాతి దూలం లాగుడు పోటీలు నిర్వహించారు నిర్వహించారు ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ పోటీల్లో రామొదటి విజేత ఎర్రి స్వామి. బోమ్మనహల్ మండలం లింగదల్ గ్రామం 20000రెండు పూజారి బండయ్య రెండవ విజేత. 10000మూడవ విజేత. బసన్న ఉద్దేహల్. 5000 నిర్వాకులు చిరంజీవి అఖిల్. గాందలింగ లాలు స్వామి. చక్రి మంజు భీమన్న అశోక్ రఘు. తదితరులు పాల్గొన్నారు

## పూర్వపు ఎంపీడీవో ఏ.వి శ్రీనివాసులు పై చర్యలు
## తీసుకోవాలని దోనేకల్లు ఆర్ కొట్టాల గ్రామస్తుల ఫిర్యాదు



అనంతపురం జిల్లా : విడపనకల్లు మండలం దోనేకల్లు ఆర్ కొట్టాల బీటీ రోడ్డు నిర్మాణ పనుల్లో పనులు చేయకుండా బిల్లులు కాజేసిన పూర్వపు ఎంపీడీవో ఏవి శ్రీనివాసులపై చర్యలు తీసుకోవాలని మంగళవారం విడపనకల్లు మండల కేంద్రంలో ప్రజా వేదికలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు వివిధ ఆధారాలతో కూడిన పేపర్లను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు మంత్రి జిల్లా ఉపాధి హామీ పిడి సలీం బాషా పై ఆగ్రహం వ్యక్తం చేశారు అవినీతి ఆరోపణలు చేసిన అధికారులకు వత్తాసు పలికితే తాము అలాంటి అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ పిడి సలీం భాషకు వెంటనే అతనిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు దొనేకల్లు గ్రామస్తులు సురేషు శివలింగ రాంబాబు తదితరులు పాల్గొన్నారులు ముందుకు వెళ్తున్నాం. కానీ కొంతమంది దుర్మార్గులు ఏమి చేయటం చేతకాక కోర్టుకెళ్లి స్టెల్ తెస్తున్నారు మీరు ఏమి చేయలేరు ఏం పీకలేరు అర్థం చేసుకోండి ఇప్పటికైనా అని రజక హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాచకొండ లక్ష్మయ్య హెచ్చరించారు

## వ్యవసాయ యాజమాన్య పద్ధతులు అమలు చేయండి...

# అధిక దిగుబడి సాధించండి.

-డివిజన్ పరిధిలో 29 మంది రైతుల పొలాలను పరిశీలించారు.

-రైతులందరూ ఉత్తమ వ్యవసాయ యాజమాన్య పద్ధతులను అనుసరిస్తే మంచి దిగుబడి వస్తుంది.

-ఏపీఎస్ఓపి సీఏ ఇవి లేటర్, బి. వెంకటేష్.



ధర్మవరం రూరల్ : రైతులందరూ ఉత్తమ వ్యవసాయ యాజమాన్య పద్ధతులను అనుసరిస్తే మంచి దిగుబడి వస్తుందని ఏపీ ఎస్ఓపి సీఏ ఇవిలేటర్ బి. వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లాలోని పలు గ్రామాలతో పాటు మండల పరిధిలోని ఆకుతోటపల్లి, చింతలపల్లి రైతుల యొక్క పొలాలను వారు పరిశీలించారు.



ఇందు జిఏపీ సర్టిఫికేషన్ కోసం బాటమ్మ స్వామి రైతు ఎన్ఎసిఎస్ లిమిటెడ్ ద్వారా ఏపీఎస్ఓపి సీఏకు నమోదు చేసుకోబడిన డివిజన్ పరిధిలోని 29 మంది రైతుల పొలాలను కూడా వారు పరిశీలించారు. రసాయన ఎరువులు పురుగుల మందులను సిఫారసు మేరకు మాత్రమే వాడాలని రైతులకు సూచించారు. విత్తన ధ్రువీకరణ ప్రాముఖ్యతను కూడా వారు తెలియజేశారు. పురుగుల మందుల అవశేషాల పరీక్ష నిమిత్తం విత్తన నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో మారుతి, ఎన్ ఎం ముస్తఫా, టెక్నికల్ అడ్వైజర్ ఉపేందర్ రెడ్డి, ఏఈఓ బత్తలపల్లి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి.

-కస్తూరిబా బాలికల పాఠశాల, కళాశాలకు ప్రవేశాల కొరకు దరఖాస్తులు చేసుకోండి.

-2025-26 విద్యాసంస్థలకు ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు.

-మైనార్టీ విద్యార్థులకు అధిక అవకాశం ఇవ్వబడును.

-ప్రిన్సిపల్ ఏ. చంద్రకళ.




ధర్మవరం :ధర్మవరం పట్టణములోని మోటుమర్ల గ్రామంలో గల కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో ఆరవ తరగతికి ,ఇంటర్మీడియట్ ప్రవేశాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఏ. చంద్రకళ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... 2025-26 విద్యా సంవత్సరముకు గాను ప్రవేశాల కొరకు దరఖాస్తులను స్వీకరించడానికి నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కలదని తెలిపారు. కావున అనాథలు, తల్లి లేక తండ్రి లేని వారు,బడి బయట పిల్లలు, బడి మానివేసిన వారు, ఎస్సీ, ఎస్టీ ,ఓబీసీ, మైనారిటీ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం కలదని తెలిపారు. మైనారిటీ విద్యార్థులకు అధిక అవకాశం ఉందని, ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే ప్రవేశం కొరకు పరిగణలోకి తీసుకొనబడుతుందని తెలిపారు. ఎంపిక చేసిన విద్యార్థులు వివరాలు తల్లిదండ్రుల ఫోన్లకు రాష్ట్రము నుండి నేరుగా మెసేజ్ ద్వారా పంపబడుతుందని తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థిని తోపాటు తల్లిదండ్రుల యొక్క ఆధార్ కార్డులు, విద్యార్థిని ఫోటో, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రము, చిరునామా తో కూడిన సెల్ నెంబర్ తప్పక ఆన్లైన్లో జతపరచాలన్నారు. ఈ అవకాశాన్ని అవకాశమున్నవారు తప్పక సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వివరాలకు మా పాఠశాలలో సంప్రదించవచ్చునని తెలిపారు.

# ఒంటిపూట బడులలో అదనపు తరగతులు నిర్వహించరాదు.

-జెండా తీవ్రత అధికంగా ఉంది. విద్యార్థులు వడదెబ్బకు గురి అవుతారు.

-ప్రైవేటు విద్యాసంస్థలు అదనపు తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు.

-మండల విద్యాశాఖ అధికారులు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్.



ధర్మవరం : ధర్మవరం పట్టణము గ్రామీణ ప్రాంతాలలో ప్రస్తుతం ఒంటిపూట బడులు ప్రారంభం కావడం జరిగిందని, ఈ క్రమంలో మధ్యాహ్నము నుండి అదనపు తరగతులు ఎవ్వరూ కూడా నిర్వహించరాదని మండల విద్యాశాఖ అధికారులు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున, విద్యార్థులు వడదెబ్బకు గురికావలసి వస్తుందని, అందుకే అదనపు తరగతులు ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ పాఠశాలలలోనూ, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో నిర్వహించరాదని వారు స్పష్టం చేశారు. ఇప్పటికే కొన్ని ప్రైవేట్ పాఠశాలలు నడుపుతున్నట్టు మా దృష్టికి వచ్చిందని, అలా కాకుండా వెనువెంటనే అదనపు తరగతులను తొలగించాలని తెలిపారు. లేనియెడల డీఈఓ ఆదేశాల మేరకు ఆ పాఠశాలలపై కఠిన చర్యలను తప్పవని వారు హెచ్చరించారు. అన్ని ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వాన్నిబంధనలకు లోబడి పనిచేయాలని వారు తెలియజేశారు.

## మొదటి రోడ్డు శివాలయం

# పునర్నిర్మాణంకి నా వంతు సహకరిస్తా

అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధికారులకు హామీ

ఎమ్మెల్యేతో ఆలయ ఇన్ ఛార్జ్ ఈఓ శోభ మర్యాదపూర్వక భేటి

ఆలయ అభివృద్ధి, పలు అంశాలపై చర్చించిన ఎమ్మెల్యే



అనంతపురం : అనంతపురం నగరంలోని మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర, కోదండ రామాలయం పునర్నిర్మాణంకి తన వంతు సహకారం అందిస్తానని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆలయ ఇన్ ఛార్జి ఈఓ శోభ ఎమ్మెల్యేతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆలయ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ప్రస్తుతం పునర్నిర్మాణం కోసం దేవాదాయ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రూ.4.50కోట్లతో అంచనాలు సిద్ధం చేశారని ఎమ్మెల్యే దృష్టికి ఈఓ తీసుకెళ్లారు. ఆలయ నిర్మాణానికి సంబంధించిన అన్ని అంశాల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ పనులకు సంబంధించి దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి.. నిధులను త్వరగా మంజూరు చేయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన అంశాన్ని దేవాదాయశాఖ మంత్రి దృష్టికి కెళ్లి.. నిధులు వచ్చే చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ భక్తమండలి సభ్యులు దాడి శ్రీనివాసులు చౌదరి, నరేంద్ర చౌదరి, జి.జే. వేణు, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించేందుకే ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు

ఉరవకొండ నియోజకవర్గంలో అభివృద్ధిని శరవేగంగా ముందుకు తీసుకెళ్తాం..

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతి మండలంలో కూడా ఏర్పాటు చేస్తాం

అర్జీలన్నీ నమోదు చేసుకొని ఒక బాధ్యతతో వాటిని పరిష్కరిస్తాం

రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

విడపనకల్లు తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్..





అనంతపురం, : ప్రజల సమస్యలను పరిష్కారం చేసే దిశలోనే మండల కేంద్రంలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, అర్జీలన్నీ ఒక బాధ్యతతో పరిష్కరిస్తామని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మంగళవారం ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండల కేంద్రంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ అర్జీలను స్వీకరించారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో మంత్రి మొక్కను నాటారు. అనంతరం అక్కడే రూఫ్ టాఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పనులకు మంత్రి భూమి పూజ చేశారు. తదనంతరం ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడి వారిని మంత్రి పేరుపేరునా పలకరించారు.ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సుదీర్ఘకాలం ఉండడంతో సమావేశాల్లో ఎక్కువ కాలం గడపడం, అనేక సమస్యలపై ఫోన్లు రావడం జరిగిందని, ఇలాంటివన్నీ చూసిన తర్వాత ఒక కార్యక్రమం రూపొందించాలనుకున్నామన్నారు. 30 ఏళ్లుగా మీలో ఒకడిగా భావించి నన్ను ఈ స్థాయి తీసుకొచ్చిన ఉరవకొండ నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకునే బాధ్యత తనపై ఉందన్నారు. రాష్ట్రంలో తనకున్న బాధ్యతలను ఒకవైపు నిర్వర్తిస్తూనే, నియోజకవర్గ బాధ్యతలను కూడా పూర్తిస్థాయిలో చేయాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. రాష్ట్రానికి మంత్రినైనా జిల్లాకు, ఉరవకొండ నియోజకవర్గంకు మొదటి కూలీగానే పనిచేస్తానన్నారు. తన ఆలోచనలు, దృక్పథంలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు. మీలో ఒకడిగా మీ కష్టాలను, కన్నీళ్లను, బాధలను చూసి సమస్యలను పరిష్కారం చేసే దిశలోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో అప్పులను వారసత్వంగా ఇచ్చారని, ఆస్తులు లేకుండా అప్పులు ఇచ్చిపోతే ఆ కుటుంబాన్ని నెట్టుకు రావడం ఎంత భయంకరంగా ఉంటుందో ఈరోజు రాష్ట్రంలో కూడా ఆర్థిక పరిస్థితి అంతే అస్తవ్యస్తంగా ఉందన్నారు. పూర్తి అప్పులమయం అయిపోయిందని, శుక్రవారం రోజు బ్యాంకుల నుంచి అప్పు కట్టాలని తనకు ఫోన్లు వస్తాయన్నారు. వీటన్నిటిని నడుమ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు అన్నింటినీ సమతూకం చేసుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు. మన ఆదాయం ఎంత, మన ఖర్చు ఎంత అనేది మామూలుగా చెప్పాలంటే రాష్ట్ర మొత్తం వచ్చే ఆదాయం, కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఆదాయం మొత్తం తీసుకుంటే మనం ప్రభుత్వాన్ని నడపడానికి, జీతభత్యాలకు, పాత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలు కట్టేందుకు సరిగ్గా సరిపోతుందని, ఒక్క రూపాయి మిగలడం లేదన్నారు. పాఠశాలలు, ఆసుపత్రులు ఎలా నడపాలి, మధ్యాహ్న భోజనం ఎలా నడపాలి, లాంటివన్నీ ఆపలేని పథకాలని, వీటన్నిటిని నడపాలంటే అప్పుల మీద ఆధారపడాల్సిన పరిస్థితి ఉందన్నారు. వీటితోపాటు హంద్రీనీవా కాలువ, జిబిసి కాలువ, విడపనకల్లు నుంచి గడేకల్లుకు, వి.కొత్తకోటకు, హావలిగి రోడ్డు, తాగునీటి ఏర్పాట్లు, ప్రజల ఆశలు, ఇబ్బందులు అన్నిటినీ సమతూకం చేసుకుంటూ ముందుకెళ్లడం అంటే కత్తి మీద సాములాంటిదే అన్నారు. మీరు పెట్టిన నమ్మకం వమ్ము కానీయకుండా రోజుకు మరిన్ని గంటలు అదనంగా కష్టపడతామని, తగ్గేది లేకుండా పని చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తామని, నియోజకవర్గంలో గతంలో లాగా అభివృద్ధిని ఎలా అయితే పరుగులు పెట్టించామో అలాగే నియోజకవర్గంలో అభివృద్ధిని శరవేగంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. ఉరవకొండలో డిగ్రీ, జూనియర్ కాలేజీలు, హాస్పిటల్ ఏర్పాటు, జిబిసి కెనాల్ కు సిమెంట్ లైనింగ్, తాగునీటి పైప్ లైన్లు తమ హయాంలోనే ఏర్పాటు చేశామని, ఇంతకుముందు మనం చేసిన పనులు ఆగిపోతే మళ్ళీ ఇప్పుడు మొదలు పెట్టాల్సిన పరిస్థితి ఉందన్నారు. జిల్లాకు అదనంగా నీళ్లు వస్తే తప్ప మన జీవితాలు మారవని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో లేనటువంటి విధంగా 3,800 కోట్ల బడ్జెట్ కేటాయింపులు హంద్రీనీవా కాలువకు కేటాయించామని గర్వంగా చెబుతున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశీస్సులతోనే అది చేయగలిగామని, జిల్లాపై ఉన్న ప్రేమ, బాధ్యతతోనే చేశామన్నారు. కేవలం కేటాయింపులు మాత్రమే చేయలేదని, కేటాయింపులు చేసిన మరుసటి రోజు నుంచే పనులు ప్రారంభించామని, గత ప్రభుత్వంలో గంపమన్ను తీయలేదని, కానీ మనం సంవత్సరంలోనే ఎన్ని కష్టాలు వచ్చినా ఇంకా నిలదొక్కుకోకుండా బడ్జెట్ కేటాయింపులు పెట్టి పనులు ప్రారంభించామని, సోమవారం వెళ్లి చూస్తే 10 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. 70 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకోవడం జరిగిందని, భగవంతుడు సహకరిస్తే ఈ సీజన్లోనే పనులు పూర్తి చేసి 10, 12 మోటర్లు వేసుకునేలా చేస్తే నీళ్ల ఇబ్బందులు లేకుండా పోతుందన్నారు. రైతుల ఇబ్బందులు తీరాలంటే నీళ్లు ఇస్తే ఎవరి పని వాళ్లు చేసుకుంటారన్నారు. కాలువలను సజావుగా నిర్వర్తించే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. తాను ఎక్కడున్నా ఉరవకొండలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతాయని, హంద్రీనీవా కాలువ కింద డబ్బులు రానటువంటి రైతులకు 50 కోట్ల రూపాయలను విడుదల చేశామని, కాలువలు తవ్వేందుకు భూ సేకరణ కోసం మరో 30 కోట్లు ఇస్తున్నామన్నారు. వజ్రకరూరు మండలంలో కాలువల పనులకు డబ్బులు కేటాయింపులు చేసుకున్నామన్నారు. విడపనకల్లు నుంచి గడేకల్లుకు వెళ్లే రోడ్డును మంజూరు చేయించామని, తొందరలో పనులు ప్రారంభమవుతాయన్నారు. ఈ ఒక్క పని ఆగేదానికి లేదని, నియోజకవర్గం రుణం తీర్చుకునేందుకు పనిచేస్తూనే ఉంటామన్నారు.ఉరవకొండలో ప్రతి కులానికి ఒక కమ్యూనిటీ హాల్ ఉండాలనే ఉద్దేశంతో గతంలో ఊహించని రీతిలో నిధులు కేటాయించామన్నారు. వాల్మీకి కమ్యూనిటీ హాల్ కి 50 లక్షలు రూపాయలు, కురుబ సామాజిక వర్గానికి చెందిన కమ్యూనిటీ హాల్ కి 50 లక్షలు, ఎస్సీల కమ్యూనిటీ హాల్ కి రూ. 50 లక్షలు, మైనార్టీ కమ్యూనిటీ హాల్ కి రూ. 50 లక్షలు, యాదవుల కమ్యూనిటీ హాల్ కి 30 లక్షల రూపాయలు, కృష్ణదేవరాయల బలిజ సామాజిక వర్గానికి చెందిన కమ్యూనిటీ హాల్ కి నిధులు కేటాయించామని, ప్రతి కులానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అభివృద్ధిలోను, సామాజిక అభివృద్ధిలోనూ రెండింటినీ సమతూకంగా ముందుకు తీసుకెళుతున్నామన్నారు. తనకు కష్టమైనా సరే నియోజకవర్గంలో మీ పనులు ఆగకూడదనేది లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈరోజు పెద్ద ఎత్తున పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, ఇందులో ప్రజల అర్జీలను రాసేందుకు సిబ్బందిని ఏర్పాటు చేశామని, ప్రతి అర్జీకి రసీదు ఇస్తారని, కంప్యూటర్లో ఎంట్రీ చేస్తారని, ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారన్నారు. ఇందులో మీరు ఇచ్చే అర్జీని నమోదు చేసుకుని ఆన్లైన్లో నమోదు చేస్తారని, అధికారులు మీ వద్దకు వచ్చి విచారణ చేసి అర్జీలను పరిష్కరిస్తారని, వచ్చిన అర్జీలలో ఎన్ని పరిష్కారం అయ్యాయి ఎన్ని చేయాల్సి ఉంది అనే దానిపై తాను పర్యవేక్షణ చేస్తానన్నారు. విడపనకల్లు మండలంలో ఎన్ని అర్జీలు వచ్చాయి ఎన్ని పరిష్కరించారు అనేది వారానికి ఒకటి రెండు రోజులు పరిశీలన చేస్తామని, భూమికి సంబంధించిన పలు సమస్యలలో ఇబ్బందులు వస్తాయని, వాటిలో చేయగలిగినవి ఖచ్చితంగా పరిష్కరిస్తామని, మిగిలినవి నీళ్లు, రోడ్లు, డ్రైనేజీలు, సిమెంట్ రోడ్లు, కరెంట్ లైన్స్ కావాలన్నా ఏదో ఒక దశలో వాటన్నిటికీ పరిష్కారం చూపిస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతి మండలంలో కూడా ఏర్పాటు చేస్తామన్నారు. బుధవారం బెలుగుప్ప మండలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అనంతరం నియోజకవర్గంలోని ఇతర మండలాల్లో నిర్వహిస్తామన్నారు. అర్జీలన్నీ నమోదు చేసుకొని ఒక బాధ్యతతో పరిష్కారం అయ్యే వాటిని పరిష్కరిస్తామన్నారు. పరిష్కారం కానీ సమస్యలకు ప్రత్యామ్నాయం ఏమి అనేది ఆలోచన చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఆర్డీఓ ఎస్ఆర్బిఐ శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, జిల్లా పరిషత్ సిఈఓ రామచంద్రారెడ్డి, డిఎల్డిఓ విజయలక్ష్మి, సర్పంచ్ చంద్రశేఖర్, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, ఎల్డిఎం నర్సింగరావు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డ్వామా పీడీ సలీమ్ భాష, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, సర్వే ఎడి రూప్లనాయక్, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిపిఓ నాగరాజునాయుడు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథ్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస యాదవ్, పిజిఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, డ్రగ్స్ ఏడి రమేష్ రెడ్డి, ఎంపిడిఓ షకీలాబేగం, ఇంచార్జి తహసీల్దార్ చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చావు ఇంటికి పరామర్శకు వచ్చి.. జేజేలు కొట్టించుకుంటున్నాడు

నువ్వు నవ్వుతున్నావో.. ఏడుస్తున్నావో అర్థం కావడం లేదు

మేము అనుకుని ఉంటే ఇక్కడ అడుగు కూడా పెట్టలేవ్

జగన్ పర్యటనపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం

నన్ను, నా కుమారున్ని టార్గెట్ చేయడానికే జగన్ వచ్చాడు

రామగిరిలో కాదు.. పులివెందులలోని బాత్ రూముల్లోనే ఆయుధాలుంటాయి

పోలీసులపై జగన్ వ్యాఖ్యలు ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం

జిల్లా ఎస్పీతో పాటు పోలీసులు ఇప్పటికైనా స్పందించాలి




అనంతపురం : చావు ఇంటికి పరామర్శకు వచ్చి... వెకిలి నవ్వులు నవ్వుతూ... ఒక బీసీ కుటుంబాన్ని పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి, ఆయన పార్టీ నేతలు అవమానించారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి పర్యటనపై ఆమె తీవ్రంగా స్పందించారు. వెంకటాపురంలోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... ఒక అసమర్థుడు.. చేతకాని దద్దమ్మ ప్రకాష్ రెడ్డి మాటలు విని జగన్ రెడ్డి ఇక్కడికి వచ్చి పచ్చి అబద్దాలు చెప్పి వెళ్లారని విమర్శలు చేశారు. అసలు గ్రామంలో ఏం జరిగింది ఎలా జరిగిందన్నది తెలుసుకోకుండా.. ప్రకాష్ రెడ్డి రాసిచ్చిన స్క్రిప్ట్ చదివేందుకు బెంగళూరు నుంచి జగన్ వచ్చాడని ఆమె ధ్వజమెత్తారు. ఇక్కడ కర్రలతో దాడి జరిగితే.. కొడవండ్లు, రాళ్లు, రాడ్లు అంటూ జగన్ పచ్చి అబద్ధాలు చెప్పారన్నారు. అలాంటి ఆయుధాలు పులివెందులలోని బాత్ రూముల్లో చంపడానికి ఉపయోగిస్తారు కానీ.. రామగిరిలో అలాంటివి ఉండవన్నారు. పాపిరెడ్డిపల్లిలో జరిగిన ఘటన విషయంలో అందరికన్నా ఎక్కువ బాధ కలిగింది మాకేనని.. అయితే ఇప్పటివరకు ఆ కుటుంబాన్ని వైసిపి నాయకులు ఎవరూ పరామర్శించలేదన్నారు. ప్రకాష్ రెడ్డి వెళ్లడానికి చేతకాక జగన్ రెడ్డిని పిలిపించాడని విమర్శలు చేశారు. తాము అనుకొని ఉంటే జగన్ రెడ్డి ఇక్కడ అడుగు కూడా పెట్టలేడని పరిటాల సునీత అన్నారు. ఇక్కడ జగన్ రెడ్డి నాతో పాటు నా కుమారున్ని టార్గెట్ చేయడానికే వచ్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి కూడా ఆయన మాట్లాడిన మాటల మీద తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు గురించి, మా గురించి మాట్లాడే స్థాయి జగన్ కు లేదన్నారు. మీ సొంత చిన్నాన్నను చంపితే... న్యాయం చేయాలని మీ చెల్లెలు వేడుకున్నా.. నువ్వు పట్టించుకోలేదన్నారు. ఇంట్లో తల్లికి చెల్లెళ్లకు న్యాయం చేయలేని నువ్వు లింగమయ్య కుటుంబానికి ఏం న్యాయం చేస్తావని ప్రశ్నించారు. గతంలో తన భర్త పరిటాల రవీంద్ర పై కేసులు పెట్టించి ఆయన పులివెందులకు వెళితే వాహనాలు తనిఖీ చేయించి అడ్డుకున్నారని గుర్తు చేశారు. మీ తండ్రి అలాంటి పనులు చేసినా మేము ఎక్కడా నిన్ను అడ్డుకునే ప్రయత్నం చేయలేదని సునీత అన్నారు. అయినప్పటికీ నన్ను నా కొడుకును టార్గెట్ చేశారని ధ్వజమెత్తారు. అసలు నువ్వు పాపిరెడ్డిపల్లికి ఒక బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చావా లేక మీ కార్యకర్తల చేత జేజేలు కొట్టించుకునేందుకు వచ్చావా అంటూ నిలదీశారు. మొత్తం జిల్లాలో ఉన్న మాజీ ఎమ్మెల్యేలందర్నీ పిలిపించి.. సెల్ఫీలు, షోలు చేసుకున్నారని విమర్శలు చేశారు. చావు ఇంటికి వెళ్లి దుఃఖంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఎలా పరామర్శించాలో కూడా జగన్ రెడ్డికి తెలియడం లేదన్నారు. ఆయన చుట్టూ ఉన్న మాజీ ఎమ్మెల్యేలు ఆ కుటుంబాన్ని చూసి నవ్వుతూ మాట్లాడుకుంటున్నారని విమర్శలు చేశారు. అసలు జగన్ నవ్వుతున్నాడో ఏడుస్తున్నాడో కూడా తెలియని పరిస్థితి అక్కడ కనిపించిందన్నారు. లింగమయ్య కుటుంబానికి మీరు ఏం న్యాయం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రామాలకు వచ్చి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దని... గతంలో హెచ్చరించినా జగన్ అదే పని చేసి వెళ్లాడని సునీత అన్నారు. ఎంపీపీ ఎన్నిక గురించి మాట్లాడుతున్న జగన్... మీకు అంత బలం ఉన్నా అక్కడ ఎందుకు గెలవలేదో ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. ఒక చేతకాని మాజీ ఎమ్మెల్యే ఉన్నాడు కాబట్టే... అక్కడ ఎంపీపీ ఎన్నిక మీరు గెలవలేదన్నారు. 8మంది ఎంపీటీసీలు మీ పార్టీకి ఉన్నప్పటికీ ఎన్నికల్లో పాల్గొనకుండా వాయిదా వేయించి మళ్లీ మాపై నిందలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ ఎన్నిక ముందు రోజు నుంచే ప్రకాష్ రెడ్డి గొడవలు పెట్టాలని చూస్తున్నారని.. బీసీ నేతలను పంపి రామగిరి ఎంపీడీవో కార్యాలయం వద్ద గొడవలు సృష్టించారన్నారు. ఆ తర్వాత రోజు పెనుకొండలో కూడా ఇలాంటి గొడవలే చేశారన్నారు. ఆయనకు నిజంగా ఎంపీటీసీల మీద నమ్మకం ఉంటే... ఎన్నికలకు హాజరుకాకుండా రామేశ్వరం ఎందుకు వెళ్తారని ప్రశ్నించారు. పైగా ఈ విషయంలో ఎస్ఐ సుధాకర్ యాదవ్ గురించి నువ్వు చేస్తున్న వ్యాఖ్యలు నీ స్థాయికి తగునా అంటూ నిలదీశారు. ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన నువ్వు ఒక ఎస్ఐని దూషిస్తూ, నీచంగా మాట్లాడటం సరైనది కాదంటూ హితవు పలికారు. ఎస్ఐ సుధాకర్ యాదవ్ తమకు ఎంపీటీసీల ద్వారా ఫోన్లో మాట్లాడించాడని నువ్వు బైబిల్ మీద ప్రమాణం చేయగలవా... అని సవాల్ విసిరారు. నేను భగవద్గీత మీద ప్రమాణం చేసి లేదని చెప్తానన్నారు. ఎంపీపీ ఎన్నిక గెలవలేని ఒక తోపు జీరో అయ్యాడని... అలాంటి జీరో మాటలు పట్టుకుని ఇక్కడికి వచ్చి మా కుటుంబాన్ని టార్గెట్ చేసావంటూ జగన్ పై నిప్పులు తిరిగారు.....

## జిల్లా ఎస్పీతో పాటు పోలీసులంతా జగన్ వ్యాఖ్యలపై స్పందించాలి

జగన్ రెడ్డి పాపిరెడ్డిపల్లి పర్యటనలో పోలీసులు ఎక్కడ అడ్డుకోకపోయినా... ఆయనకేదో జనం ఎక్కువగా వచ్చినట్టు... వారిని అడ్డుకున్నట్టు ప్రచారం చేసుకున్నారని పరిటాల సునీత ధ్వజమెత్తారు. వాస్తవంగా ఇక్కడ పోలీసులు రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలికారన్నారు. గతంలో తాము కనీసం వినతి పత్రాలు ఇవ్వాలన్న అడ్డుకున్న సందర్భాలను గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో ఎక్కడా అలాంటి పరిస్థితి లేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మమ్మల్ని పోలీసుల ద్వారా ఎన్ని ఇబ్బందులు పెట్టారో అంతా చూశారన్నారు. కానీ ఏ రోజు తాము పోలీసుల మీద దురుసుగా వ్యవహరించలేదన్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రి అయి ఉండి పోలీసులను గుడ్డలు ఊడదీస్తానంటూ వ్యాఖ్యలు చేస్తున్నారంటే ఆయన దిగజారుడుతనం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. పైగా రామగిరి ఎంపీపీ ఎన్నిక సందర్భంగా.... పెనుకొండలో ప్రకాష్ రెడ్డి పోలీసులను పచ్చి బూతులు తిడితే... ఇక్కడ పోలీసులు నామమాత్రంగా కూడా స్పందించలేదన్నారు. అసలు జిల్లా ఎస్పీ రత్న ఎందుకు దీని మీద స్పందించడం లేదో మాకు అర్థం కావడం లేదన్నారు. పోలీసుల్ని ఇంత కించపరిచినా మీరు మాట్లాడ లేదంటే అది వేరే విధంగా ప్రజల్లోకి వెళ్తుందని సునీత అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా జగన్ రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద జిల్లా ఎస్పీతో పాటు పోలీసులంతా స్పందించాలని పరిటాల సునీత సూచించారు.....

# విద్యాశాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం.

-వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 117 జీవో రద్దు.

-పాఠశాలలు ప్రారంభ సంవత్సరంలో విద్యా క్యాలెండర్ను అమలు చేయాలి.

-గురుకుల, మోడల్, కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి.

-పాఠశాలల్లో బాత్రూమ్స్, నీటి ట్యాంకు, పైప్ లైన్లు, విద్యుత్ పరికరాల పనులు సకాలంలో మరమ్మత్తులు చేయించాలి.

-ఒంటిపూట బడులలో నీటి కొరత ఉండకూడదు.

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, అధికారులు.



శింగనమల : శింగనమల నియోజకవర్గము ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని విద్యాశాఖ అధికారులు, తదితర సిబ్బంది తో ఎమ్మెల్యే బండారు శ్రావణి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ..... గతంలో వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 117 జి.ఓ. రద్దు తర్వాత వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్న విద్యా క్యాలెండర్ గురించి చర్చించారు. అలాగే గురుకుల, మోడల్, కెజిబివి పాఠశాలలో వచ్చే అకాడమిక్ సం. నుండి విద్యార్థుల సంఖ్య పెంచేందుకు తల్లిదండ్రులు ను ప్రోత్సహించి, ఎక్కువగా అడ్మిషన్లు జరిగేలా చూడాలని కోరారు. అడ్మిషన్లు జరిగేలోపు పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పై దృష్టి పెట్టి, ముఖ్యంగా బాత్ రూమ్స్, నీటి ట్యాంకు, పైప్ లైన్ లు, విద్యుత్ పరికరాలు, ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించాలని, తదితర అంశాలపై చేపట్టవలసిన మరమ్మతు పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. వేసవి కాలం నేపథ్యంలో నిర్వహిస్తున్న ఒంటిపూట బడులలో విద్యార్థులకు నీటి మరియు ఇతర సౌకర్యాలలో సమస్యలు రాకుండా చూడాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు... అర్హులకు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.

-ప్రభుత్వ పథకాలు కేవలం కాగితాల్లో కాకుండా, అర్హులైన లబ్ధిదారులకు సమయానికి అందలి.

-ఆర్థిక స్వావలంబన కోసం బ్యాంకులు కీలక పాత్ర పోషించాలి.

ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.



ధర్మవరం రూరల్ : ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం లో ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పి ఎం ఈ జి పి, పీఎం విశ్వకర్మ, ముద్రా లోన్లు, బీసీ కార్పొరేషన్ లోన్లు తదితర సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఐసి జనరల్ మేనేజర్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ......., అన్ని సామాజిక వర్గాల వ్యక్తులకు ఆర్థిక స్వావలంబన కల్పించడంలో బ్యాంకులు మరింత చురుకైన పాత్రను పోషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు కేవలం కాగితాల్లో కాకుండా, అర్హులైన లబ్ధిదారులకు సమయానికి అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. బ్యాంకులు వేగంగా లోన్ ప్రాసెసింగ్ చేయాలి, అవసరమైన మార్గదర్శకాలను లబ్ధిదారులకు అందించాలనీ, స్వయం ఉపాధికి తోడ్పడే పథకాలను మరింత ప్రజల వద్దకు తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని సూచించారు. ముఖ్యంగా యువత, మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు ఈ పథకాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. డిఐసి, బ్యాంకులు మరియు ఇతర శాఖల సమన్వయంతో పథకాల అమలులో వేగం పెరుగుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఐసి జనరల్ మేనేజర్, మరియు ధర్మవరం నియోజకవర్గం లోని అన్ని బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

# ఉత్కంఠ భరితంగా రాష్ట్రస్థాయి హాకీ పోటీలు.

-హెూరాహెూరీగా కొనసాగుతున్న రాష్ట్రస్థాయి హాకీ పోటీలు.

-మూడో రోజు మ్యాచ్ ఫలితాలు.

-ఆంధ్రప్రదేశ్ హాకీ అధ్యక్షులు చాణుక్యరాజు.



ధర్మవరం రూరల్ : హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ధర్మవరంలో జరుగుతున్న 15వ రాష్ట్రస్థాయి బాలుర జూనియర్ హాకీ పోటీలలో 3 వ రోజు క్వార్టర్ ఫైనల్ పోటీలు హెూరాహెూరీగా కొనసాగాయి. తిరుపతి,అనకాపల్లి మధ్య జరిగిన మ్యాచ్లో తిరుపతి 3-1, అన్నమయ్య, శ్రీకాకుళం మ్యాచ్ లో అన్నమయ్య 6-0, కాకినాడ,అనంతపురం మధ్య జరిగిన మ్యాచ్ లోకాకినాడ 5-3, కడప శ్రీ సత్య సాయి జిల్లా మ్యాచ్ 3-0 స్కోర్ తో కడప జట్లు విజయం సాధించాయి.

## బుధవారం మ్యాచుల వివరాలు:-

బుధవారం ఉదయం సెమీఫైనల్ మ్యాచ్లు జరగనున్నాయి.

బుధవారం మ్యాచ్ ల లో మొదటి సెమీ ఫైనల్ మ్యాచ్

తిరుపతి,కాకినాడ మధ్య, రెండవ సెమి ఫైనల్ మ్యాచ్ అన్నమయ్య జిల్లా, కడప జిల్లా మధ్య జరగనున్నాయి. ఈ రెండు మ్యాచ్ లలో గెలిచిన జట్లు మధ్యాహ్నం ఫైనల్ మ్యాచ్లో తలపడనున్నయి. ఈ కార్యక్రమంలో హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చాణుక్యరాజు , ట్రెజరర్ థామస్ పీటర్,సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి బంధనాథం సూర్య ప్రకాష్, సత్య సాయి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గౌరీ ప్రసాద్, ఉడుములరామచంద్ర, ఊకా రాఘవేంద్ర,మహమ్మద్ అస్లాం, ట్రెజరర్ అంజన్న,సత్య సాయి జిల్లా జాయింట్ సెక్రెటరి అరవింద్ గౌడ్, జెన్నే చందు, డైరెక్టర్లు మారుతి ప్రసాద్, ఇర్షాద్, అమునుద్దీన్,కిరణ్, వివిధ జిల్లాల హాకీఅధ్యక్షులు,కార్యదర్శులు సత్య సాయి జిల్లా హాకీ కోచ్ హసేన్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు నాణ్యమైన ఎన్టీఆర్ వైద్య సేవలు.

-సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి.

-పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం.

-ఆరోగ్యానికి సంబంధించి అత్యవసర అవసరాల సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుంది.

-వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.



ధర్మవరం రూరల్ : ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో నేడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కింద అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 20 మంది లబ్ధిదారులకు రూ. 18,81,558/- విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ..... పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సకాలంలో వైద్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది, అని పేర్కొన్నారు. ఆరోగ్యానికి సంబంధించి అత్యవసర అవసరాల సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుందనీ, ఒక్క ధర్మవరం నియోజకవర్గంలోనే దాదాపు 19 లక్షల రూపాయల మేర సహాయం అందించగలిగినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# 2029లో పులివెందులలో టీడీపీదే విజయం

ఇన్చార్జి మంత్రి సవిత

మా ప్రభుత్వంలో కక్షసాధింపులకు తావేలేదు

నియోజక వర్గ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

కుప్పంతో సమానంగా పులివెందులకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యం

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పసుపు జెండా ఎగరాలి

మహానాడును విజయవంతం చేద్దాం

ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

తెలుగు తమ్ముళ్లకు ఇన్చార్జి మంత్రి పిలుపు




పులివెందుల : 2029 సాధారణ ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ విజయం సాధించడం తథ్యమని, రానున్న స్థానిక సంస్థల్లోనూ పసుపు జెండా రెపరెపలు ఖాయమని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ధీమా వ్యక్తంచేశారు. పులివెందులలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో టీడీపీ కార్యకర్తల నియోజక వర్గ స్థాయి సమీక్షా సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ, పులివెందుల టీడీపీ కార్యకర్తల పోరాటం తిరుగులేనిదన్నారు. 2019 ఎన్నికల్లో ఒక్కసారి ఛాన్స్ అంటూ ప్రతిమాలిడిన జగన్ కు పులివెందులలో 93 వేల మెజార్టీ వస్తే... 2024 నాటికి 60 వేలకు తగ్గిపోయిందన్నారు. ఈ మెజార్టీ టీడీపీ ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారెందరికో వచ్చిందన్నారు. 2029 ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ విజయం తథ్యమని ధీమా వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడడం లేదని, అభివృద్ధికి మాత్రమే ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. పార్టీలకతీతంగా కాంట్రాక్టర్లందరూ బిల్లులు చెల్లించామన్నారు. 2019 తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ ...టీడీపీ నాయకులు, సానుభూతి పరులు చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదన్నారు.

## పులివెందుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి...

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారని మంత్రి సవిత తెలిపారు. సీఎం చంద్రబాబు కుప్పం, పులివెందులను వేర్వేరుగా చూడడం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాలను కుప్పం మాదిరిగానే అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా పులివెందుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత వెల్లడించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటుదాం...

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందులలో అన్ని స్థానాల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటుదామని ఆ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మంత్రి పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారన్నారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు ప్రారంభమయ్యాయన్నారు. ఉచిత ఇసుక, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తు న్నామన్నారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి, పేదోడి ఆకలి తీర్చామన్నారు. ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి త్వరలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామన్నారు. తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో చదువుకున్న విద్యార్థులు ఎంతమంది ఉంటే అంతమందికి రూ.15 వేల చొప్పున్న ఇవ్వబోతున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు రూ.20 వేలు అందజేయబోతున్నామన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు, నాయకులకు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు.

## మహానాడును విజయవంతం చేద్దాం...

కోటీ రెండు లక్షలకు పైగా కార్యకర్తల బలం టీడీపీ సొంతమని మంత్రి సవిత తెలిపారు. ఆస్తులు, ప్రాణాలు కోల్పోయినా తెలుగు తమ్ముళ్లు తమ భుజాన ఉన్న పసుపు జెండాను దించకుండా టీడీపీని విజయతీరాలకు చేరుస్తున్నారన్నారు. అందుకే ఏ పార్టీలోనూ దక్కని గౌరవం టీడీపీలో కార్యకర్తలకు దక్కుతుందన్నారు. మంత్రి నారా లోకేశ్...కార్యకర్తలకు అండగా నిలుస్తూ, జీవిత బీమా సౌకర్యం కల్పించారన్నారు. వారి కష్ట సుఖాలకు వెన్నుదన్నుగా ఉంటున్నారన్నారు. పార్టీ, ప్రభుత్వ పదవుల కేటాయింపులో నిజమైన కార్యకర్తలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. రాబోయే మహానాడును కడపలో నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది టీడీపీ కార్యకర్తలు, నాయకులు కడపకు రానున్నారని, వారందరికీ సంతృప్తి గొలిపేలా సేవలందించాలని మంత్రి సవిత కోరారు. కడప జిల్లా తెలుగు తమ్ముళ్లంతా ఐక్యంగా మహానాడుకు విజయవంతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## సమస్యలను పరిష్కరించుకుంటాం : మంత్రి సవిత

పార్టీలో చిన్న చిన్న సమస్యలున్నాయని, ప్రతి కుటుంబంలోనూ, ప్రతి పార్టీలోనూ ఇటువంటివి సహజమేనని మంత్రి సవిత తెలిపారు. ఆ సమస్యలను కూర్చొని పరిష్కరించుకుంటామన్నారు. కష్టపడే కార్యకర్తలకు పార్టీ అధిష్టానం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. టీడీపీ కార్యకర్తలకు, నాయకులకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటానని, ఫోన్ ద్వారా గాని, వ్యక్తిగతంగా గాని సంప్రదించొచ్చునని మంత్రి సవిత భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, పులివెందుల ఇన్చార్జి బీటెక్ రవి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారధి, శాసన మండలి సభ్యుడు రాంగోపాల్ రెడ్డి సహా పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వయం శక్తితో మహిళలు స్వయం ఉపాధి పొందాలి.

కూటమి ప్రభుత్వం కల్పించిన ఉచిత కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

నల్లమాడ ,ఓడి చెరువు,ఆమడగూరు లో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





పుట్టపర్తి : స్వయం శక్తితో మహిళలు స్వయం ఉపాధి పొందాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మహిళలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని నల్ల మాడ ,ఓడిచెరువు, ఆమడ గూరు మండల కేంద్రాల్లో ఏపీ బీసీ కార్పొరేషన్ ఆర్థిక సహాయంతో మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే స్వయం ఉపాధి ఎంతో అవసరం అన్నారు. కుటుంబ పోషణ జరగాలంటే మహిళల పాత్ర ఎంతో కీలకం అన్నారు. ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో కల్పించిన ఉచిత కుట్టు శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత తోనే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ దేశం ,రాష్ట్రం పురోగ భివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ఆనాటి ముఖ్యమంత్రిగా అన్న నందమూరి తారకరామారావు హయంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్,అడ బిడ్డలకు ఆస్తి హక్కు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందని అన్నారు. అదే బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పయనిస్తున్నా రని పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో మహిళలకు ఉపాధి పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం తరఫున కృషి చేస్తామని తెలిపారు. పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ మాట్లాడుతూ, మహిళలు సొంత కాళ్లపై నిలబడడానికి ఇలాంటి ఉచిత కుట్టు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి మహిళ ప్రభుత్వం కల్పించిన 90 రోజులపాటు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని సూచించారు. భవిష్యత్తులో ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేసే దిశగా ప్రతి మహిళ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నల్లమాడ మండలం చారుపల్లి లో ఇటీవల మృతి చెందిన కిష్టప్ప కుటుంబాన్ని పరామర్శించారు. కిష్టప్ప భార్య నాగమణి, కుమార్తె నందిని కి ధైర్యం చెప్పి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాధలో ఉన్న ఆ కుటుంబానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు వారితోపాటు నల్లమాడ టిడిపి నాయకులు అన్నం లక్ష్మీనారాయణ శ్రీరాములు చిదాంబర్ రెడ్డి, శివారెడ్డి, మధు ,వేణుగోపాల్ తదితరులు ఉన్నారు. ఓడి చెరువులో గౌనిపల్లికి చెందిన భాస్కర్ కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లమాడ టిడిపి కన్వీనర్ మైలే శివశంకర్ టిడిపి సీనియర్ నాయకులు దొందికోట కేశవరెడ్డి రమణ సలాం ఖాన్ అబ్బాస్ ఖాన్ ఓడి చెరువు మండల కన్వీనర్ జయచంద్ర మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి టీడీపీ సీనియర్ నాయకులు తుమ్మల మహబూబ్ బాషా, ఎంపీటీసీ శ్రీనివాసులు సర్పంచ్ శంకర్ రెడ్డి , నిజాం ,ఓబుల్ రెడ్డి , పీట్ల సుధాకర్ ,లక్ష్మీనారాయణ రెడ్డి, జౌళి బాబా , కంచి సురేష్, ఘంటా శ్రీనివాస్ , సుధాకర్ రెడ్డి,అంజినప్ప ,బోయపల్లి శివారెడ్డి ,సుధాకర్ , అమడ గూరు మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి కృష్ణమూర్తి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు కవితలు పాల్గొన్నారు.

# ప్రజలకు మంచి ఆరోగ్యం... రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ స్కానింగ్ పరీక్షలు ప్రారంభం.

-ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం .

-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గొప్ప ఆలోచనలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు.

-నియోజకవర్గ అభివృద్ధికి కూటమిలోని నాయకులతో కలిసి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నాం.

-ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.






తాడిమర్రి ఏ: రాష్ట్ర ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గొప్ప ఆలోచనలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, గత ప్రభుత్వ తప్పుడు ఆర్థిక విధానాల వల్ల ఏర్పడిన అప్పులను క్రమంగా తగ్గించుకుంటూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకెళ్తున్నామని తెలిపారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సమయంలో వైద్య శాఖపై రూ. వెయ్యి కోట్లకు పైగా అప్పులు ఉన్నాయని తెలిపారు. గత ఏడాది నవంబర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను ప్రారంభించామని పేర్కొన్నారు. ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను వైద్య సిబ్బందికి నిర్భయంగా తెలియజేయాలని, ప్రభుత్వం వారి కోసం నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందిస్తోందని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి కూటమిలోని నాయకులతో కలిసి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఆ తర్వాత, వైద్య శిబిరానికి హాజరైన రోగులతో మాట్లాడి, వారి ఆరోగ్య సమస్యలపై ఆసక్తిగా విచారణ చేసి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రోజాభేగం కు మంత్రి ఆదేశాలు జారీచేశారు. అంతకుముందు తాడిమర్రి ప్రధాన రహదారిలో నిర్మించిన భారతీయ జనతా పార్టీ (భాజపా) నూతన కార్యాలయాన్ని మంత్రి సత్యకుమార్యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, డిఎంహెచ్వో డిప్యూటీ డిఎంహెచ్వో, తహసీల్దార్,ఎంపీడీఓ, ఎంపీపీ ఆదినారాయణ, ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింకా రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, వైద్యులు డాక్టర్ హరిత టిడిపి మండల కన్వీనర్ రాము, అశ్వర్తు, బిజెపి మండల అధ్యక్షులు దేవర రాము, అనుభూతి రమణ, ఆనంద్, నాగార్జున, చంద్ర, పొన్నూరు రెడ్డి, వెంకట్ నాయుడు, షేక్షావలి, సదాశివుడు, నాగభూషణ, ప్రసాద్, భాస్కర్ నాయుడు, రమేష్, జనసేన దూది జయ రామాంజి, మోహన్ గౌడ్, ఆకులేటి వీరనారప్ప, పోతుకుంట రాజు, డోలా రాజారెడ్డి, బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

## గాజాకు తిరిగి వచ్చే హక్కు పాలస్తీనియన్లకు ఉండదు

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య



యుద్ధభూమిగా మారిన గాజాను అమెరికా స్వాధీనంలోకి తెచ్చుకుంటుందని గతంలో చెప్పిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో ఆసక్తికర ప్రకటన చేశారు. గాజా అమెరికా ఆధీనంలోకి వచ్చిన తరువాత ఆ ప్రాంతంలోకి తిరిగి వచ్చే హక్కును పాలస్తీనావాసులకు ఇవ్వబోమని చెప్పారు. ఓ టీవీ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. భవిష్యత్తులో తాము నివాసముండే స్థలం గాజాయేనని పాలస్తీనావాసులు భావిస్తుండగా, వారిలో ఆ భావన తొలగేలా కృషిచేయాలని ట్రంప్ తన మిత్రదేశాలైన జోర్డాన్, ఈజిప్టుపై ఒత్తిడి తెస్తున్నారు. ఆయన మాట్లాడుతూ "పాలస్తీనియన్లకు ప్రస్తుతం ఉన్న ప్రదేశం నుంచి కొంచం దూరంలో సురక్షితమైన ఆవాసాలను నిర్మిస్తాం. ఈలోగా ఈ ప్రాంతాన్ని నేను తీసుకుంటాను. భవిష్యత్తులో దీన్నొక రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుగా చూడండి. ఇది చాలా అందమైన ప్రదేశం. పెద్దగా సొమ్ము కూడా అవసరం లేదు" అని వ్యాఖ్యానించారు. మరోవైపు, పాలస్తీనాను సౌదీ అరేబియాలో ఏర్పాటు చేసుకోవాలంటూ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అందుకు తగినంత భూమి సౌదీలో ఉందన్నారు. 'సౌదీ ప్రజలు సౌదీ అరేబియాలో పాలస్తీనాను ఏర్పాటు చేసుకోవచ్చు. అక్కడ చాలా భూమి ఉంది. అక్టోబరు 7 ఘటనల తర్వాత ఇక్కడ పాలస్తీనా ఏర్పాటును మేం అనుమతించం' అని తేల్చిచెప్పారు. నెతన్యాహూ వ్యాఖ్యలను సౌదీ తీవ్రంగా ఖండించింది.

## ఇలా కాళ్ల మధ్య దిండు పెట్టుకుని పడుకుంటే



## ఊహించని లాభాలు ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే

వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, కాళ్ల మధ్య దిండు పెట్టుకుని నిద్రపోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అది ఎడమ వైపున అయినా లేదా కుడి వైపున అయినా మంచిదే అంటున్నారు. మీ ఎడమ లేదా కుడి వైపు పడుకునేటప్పుడు మీ కాళ్ళ మధ్య దిండును ఉంచుకోవడం మీ వెన్నెముకకు చాలా మంచిదని చెబుతున్నారు. ఈ అలవాటు మీ వెన్నెముకను నిటారుగా ఉంచడానికి సహాయపడుతుంది. నిటారుగా నిద్రపోవడం వల్ల తుంటి, దిగువ వెన్నెముకలో సమస్యలు వస్తాయి. ఇలా దిండుతో నిద్రపోతే మీకు ఎలాంటి సమస్యలు ఉండవని సూచిస్తున్నారు. ఎక్కువసేపు కూర్చుని పనిచేసే వారికి వెన్నెముక వంగిపోయే అవకాశం ఉంది. అందుకే మీరు మీ కాళ్ళ మధ్య దిండు పెట్టుకుని నిద్రపోయినప్పుడు అది మీ వెన్నెముకపై ఒత్తిడిని తగ్గిస్తుంది. అంతేకాకుండా, ఇది వెన్నునొప్పి వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. మీ కాళ్ళ మధ్య దిండు పెట్టుకుని నిద్రపోవడం వల్ల శరీర స్థితిని నిర్వహించడానికి సహాయపడుతుంది. వెన్నునొప్పి, కీళ్ల నొప్పులు వంటి సమస్యలు ఉన్నవారికి దిండ్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు కూడా చెబుతున్నారు. మన దినచర్యలో నిద్ర ఒక ముఖ్యమైన భాగం. ఇది మన శరీరానికి విశ్రాంతినిస్తుంది. అలసట నుండి కోలుకోవడానికి సహాయపడుతుంది. రోజూ తగినంత నిద్ర రాకపోవడం వల్ల డిప్రెషన్, డయాబెటిస్, ఊబకాయం, గుండెపోటు, అధిక రక్తపోటు, స్ట్రోక్ వంటి సమస్యలు వస్తాయి. ఇంకా, నిద్ర లేమి వల్ల కళ్ళు ఉబ్బడం, నల్లటి వలయాలు, చిరాకు, జ్ఞాపకశక్తి కోల్పోవడం, గందరగోళం, త్వరగా నిర్ణయాలు తీసుకోలేకపోవడం, సమాచారాన్ని విశ్లేషించలేకపోవడం, ఆకలి లేకపోవడం వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి.

## దేశ అత్యున్నత పురస్కారం..



## అది బంగారు పతకం కాదట దేంతో చేస్తారంటే

వివిధ రంగాల్లో అసాధారణమైన విశిష్ట సేవలను అందించిన వారి గౌరవార్థం భారత ప్రభుత్వం ఈ భారతరత్న అవార్డులను ప్రకటిస్తుంది. ఇది దేశంలో అత్యున్నత పౌరపురస్కారం. గతేడాది రికార్డు స్థాయిలో ఐదుగురికి కేంద్ర ప్రభుత్వం భారత రత్న పురస్కారాలను ప్రకటించింది. కర్పూరి ఠాకూర్, లాల్ కృష్ణ అద్వానీ, చౌదరి చరణ్ సింగ్, మన తెలుగు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, ఎంఎస్ స్వామినాథన్‌ను భారతరత్న వరించింది. ఈ ఏడాది కూడా కొందరికి భారత రత్న ప్రకటించే అవకాశముందన్న ప్రచారం జరుగుతోంది. రతన్ టాటా, మన్మోహన్ సింగ్‌తో పాటు టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్, బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరాం తదితరులు భారత రత్న రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో భారత రత్న పతకం గురించి ఈ అసక్తికరమైన విషయాలు మీ కోసం..

**అది బంగారు పతకం కాదు..**

ఈ పురస్కారంతో అందుకునే వారికి ప్రశంసాపత్రం, మెడల్ తో పాటు ప్రభుత్వం మరెన్నో సౌకర్యాలను కూడా కల్పిస్తుంది. కొన్ని ప్రాధాన్యతలను కూడా ఇస్తుంది. ప్రత్యేక ప్రభుత్వ కార్యకలాపాలకు కూడా వారికి ఆహ్వానం అందుతుంది. ఈ పురస్కారం వేడుకలో పాల్గొనడమే గర్వకారణంగా భావిస్తారు. ఇక రాష్ట్రపతి చేతుల మీదుగా భారత రత్న పతకాన్ని మెడలో ధరించిన సమయం ఎంతో ఉద్విగ్నతకు లోనవుతారు. ఇందులో అందించే మెడల్ ను పలువురు తమ సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసి తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తుంటారు. అయితే దీనిని చూడగానే సహజంగా అంతా అనుకునేది ఇది బంగారు పతకం అయ్యుంటుందని.. కానీ అది నిజం కాదు.

**రాగికి మెరుగులద్ది..**

భారత రత్న పతకం తయారీకి వెండి, బంగారం వంటి విలువైన లోహాలను అసలే వాడరట. ఈ మేరకు సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ వెబ్ సైట్ లో అందించిన సమాచారం మేరకు తెలుస్తోంది. భారత రత్నకు ఎంపికైన వారికి రాష్ట్రపతి సంతకం చేసిన సర్టిఫికెట్ ను ఇస్తారు. అలాగే దీంతో పాటు ఇచ్చే మెడల్ రావి ఆకు ఆకారంలో ఉండి దానిపై సూర్యుడి ఆకారం మరోవైపు మూడు నాలుగు సింహాల గుర్తు దాని కింద సత్యమేవ జయతే అని హిందీలో రాసి ఉంటుంది. అయితే దీని తయారీకి స్వచ్ఛమైన రాగి లోహాన్ని వాడటం విశేషం. దీని పొడవు 5.8 సెం.మీ, వెడల్పు 4.7 సెం.మీ, 3.1 సెం.మీ మందంతో తయారు చేస్తారు. పైపూతగా ఆకుపై ఉన్న సూర్యుడి చిత్రానికి ప్లాటినంతో తయారు చేస్తారు.

**దేశంలో ఒక్కచోటే తయారీ..**

భారత రత్న పతకాలను దేశంలో ఒకే చోట తయారు చేస్తారు. ఈ బాధ్యతను భారత ప్రభుత్వం కోల్ కతా

## వెల్ కం టూ మై ఫ్రెండ్ మోదీకి స్వాగతం పలికిన ఫ్రాన్స్ అధ్యక్షుడు



భారత ప్రధాని మోదీకి ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ ఘన స్వాగతం పలికారు. పారిస్‌లో ఏఐ సమ్మిట్‌కు సహ అధ్యక్షత వహించే ముందు జరిగిన విందులో మోదీని ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆప్యాయంగా కౌగిలించుకున్నారు. వెల్ కం టూ మై ఫ్రెండ్.. మోదీకి స్వాగతం పలికిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ప్రధాని నరేంద్ర మోదీ కి ఫ్రాన్స్ లో ఘన స్వాగతం లభించింది. ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్(%జుఎమిఅబవశ్రీ మీుఎతీశీఅ%).. వెల్ కం టూ మై ఫ్రెండ్ మోదీ అంటూ స్వాగతం పలికారు. ఈ క్రమంలో పారిస్‌లో జరుగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్ మూడో ఎడిషన్‌కు మోదీ సహ అధ్యక్షత వహించనున్నారు. ఈ సమ్మిట్‌లో ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అణుశక్తి సహా ఇతర ఆధునిక సాంకేతికతలపై చర్చలు జరగనున్నాయి. ఈ సమ్మిట్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏఐ టెక్నాలజీ సీఈఓలు సహా పలువురు నాయకులకి కీలక వేదికగా మారింది.

**ద్వైపాక్షిక సంబంధాలపై..**

దీంతోపాటు భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై ప్రధాని మోదీ, ఫ్రెంచ్ అధ్యక్షుడితో కలిసి చర్చించనున్నారు. ఈ చర్చల్లో ప్రధానంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను సురక్షితంగా అభివృద్ధి చేయడంపై ఫోకస్ చేయనున్నారు. అలాగే ఈ సమ్మిట్ యూకే, దక్షిణ కొరియా వంటి దేశాల్లో గతంలో జరిగిన సమ్మిట్లలో కొనసాగుతున్న ఆవిష్కరణలపై మరింతగా చర్చిస్తారు. ఈ సమ్మిట్ కేవలం సాంకేతికతపై మాత్రమే ఫోకస్ చేయకుండా, అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న రంగంలోని సవాళ్లు, అవకాశాల గురించి కూడా చర్చించేందుకు వేదికగా ఉంటుంది.

**మోదీ ప్రసంగం..**

ఈ శిఖరాగ్ర సమావేశంలో ప్రధానంగా నైతిక, బాధ్యతాయుతమైన వినియోగంపై చర్చిస్తారు. ఈ సమ్మిట్‌లో భాగంగా ప్రధానమంత్రి మోదీ.. ఏఐ టెక్నాలజీ భవిష్యత్తులో అందించే అవకాశాలపై ప్రపంచ నాయకులతో కలిసి చర్చించనున్నారు. ప్రధాని మోదీ, ఫ్రెంచ్ అధ్యక్షుడు మాక్రాన్ ఇద్దరూ కూడా ఫోరంలో ప్రసంగిస్తారు. ఈ ఫోరం భారతదేశం, ఫ్రాన్స్ వ్యాపార రంగం మధ్య అనుసంధానాన్ని మరింత బలపరుస్తుంది. ప్రపంచ నాయకులు, టెక్నాలజీ ల సమావేశానికి సహ అధ్యక్షత వహించడం గౌరవంగా ఉందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ అన్నారు.

**ఇటర్ వ్యవస్థ..**

ఇటర్ సైట్ సందర్శన తర్వాత ప్రధాని మోదీ తన ఫ్రాన్స్ పర్యటన పూర్తవుతుంది. (అంతర్జాతీయ థర్మోన్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్) ఒక ముఖ్యమైన ప్రాజెక్ట్. ఇది క్లీన్ న్యూక్లియర్ ఫ్యూజన్ ఎనర్జీని అభివృద్ధి చేసే లక్ష్యంతో రూపొందించబడింది. భారత్ ప్రాజెక్టులో కీలక భాగస్వామిగా ఉంది. ద్వారా ప్రపంచానికి సురక్షితమైన శక్తి వనరులను అందించేందుకు ఇరు దేశాలు కృషి చేస్తున్నాయి.

## రాబోయే నాలుగేళ్లలో 63లక్షల ఎయిడ్స్ మరణాలు!



**అనాథలవ్వనున్న 34 లక్షల చిన్నారులు**

**ఐరాస ఎయిడ్స్ విభాగం ఆందోళన**

**ట్రంప్ సాయం నిలిపివేయడమే కారణం!!**

ఎయిడ్స్ మహమ్మారి 2029కల్లా విశ్వరూపం చూపే ప్రమాదముందని ఐక్య రాజ్య సమితి(ఐరాస) ఎయిడ్స్ విభాగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. అమెరికా ఇస్తున్న అంతర్జాతీయ సాయాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయమే ఇందుకు కారణమని ఐరాస ఆరోపిస్తోంది. మూడు దశాబ్దాలకు పైగా ఐరాస 160కి పైగా దేశాల్లో ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాలను చేపడుతోంది. ఐరాసకు అమెరికా ఏటా పేదరిక నిర్మూలన, వ్యాధుల నిర్మూలన, మానవతాసాయానికి రూ.3,83,160 కోట్లను విరాళంగా అందజేస్తోంది. ఈ విరాళాలను యూఎస్ఎయిడ్ ఫండ్ నుంచి పంపిణీ చేస్తారు. ఈ ఎయిడ్‌లో పనిచేసే 13 వేల మంది సిబ్బందిని తొలగించడమే కాకుండా.. గ్రాంట్లపై 90 రోజుల పాటు తాత్కాలికంగా నిలిపివేస్తూ ట్రంప్ ఉత్తర్వులిచ్చారు. దాంతో.. యూఎన్ఎయిడ్స్‌కు అందే విరాళాలు కూడా నిలిచిపోయాయి. ఎయిడ్స్ కేసులు ఎక్కువగా ఉన్న ఇథియోపియా, ఉగాండా, మొజాంబిక్ వంటి దేశాలకు అమెరికా నుంచి ఏటా రూ.3,498 కోట్ల సాయం అందుతుందని, ఈ సాయం ఆగిపోతే.. ఎయిడ్స్ కేసులు ఏ స్థాయిలో పెరుగుతాయో ఊహించలేమని ఐరాస ఎయిడ్స్ విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విన్నీ బయాన్‌యిమా ఆందోళన వ్యక్తం చేశారు. "2029 కల్లా 63 లక్షల ఎయిడ్స్ మరణాలు సంభవిస్తాయి. కొత్తగా 87 లక్షల మంది ఎయిడ్స్ బారిన పడే ప్రమాదముందని అంచనా. అంతేకాదు.. ఎయిడ్స్ బాధితుల పిల్లలు సుమారు 34 లక్షల మంది అనాథలుగా మారుతారు" అని ఆమె ఆమె వాపోయారు. కాగా, యూఎస్ఎయిడ్‌కు నిధులను నిలిపివేయడానికి కారణాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్, టెస్లా అధినేత ఈలాన్ మస్క్ ఇప్పటికే పలు వేదికలపై వివరించారు. యూఎస్ఎయిడ్‌లో పనిచేస్తున్న వారు ఉగ్రవాదులు/తీవ్రవాదులకు సహకరిస్తున్నారని ఆరోపించారు. అందుకే.. ఆ సంస్థలో పనిచేస్తున్న వారిని తొలగించామన్నారు.

## కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడే 5 అద్భుతమైన

## డ్రింక్స్ ఇవి రోజూ తాగి చూడండి

శరీరంలో యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉండటం వల్ల కిడ్నీలో రాళ్లు, కిడ్నీ ఫెయిల్యూర్ వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి ఇలాంటి తీవ్రమైన పరిస్థితులు రాకుండా ఉండాలంటే శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడం చాలా ముఖ్యం. యూరిక్ యాసిడ్ స్థాయిలను సహజంగా నియంత్రించడంలో సహాయపడే 5 ఆయుర్వేద డ్రింక్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



**అల్లం-పసుపు టీ**

ఈ రెండు సుగంధ ద్రవ్యాలు ఔషధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. పసుపులో కర్కుమిన్ యాంటీ ఇన్ఫ్లమేటరీ యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. అల్లంలో కూడా అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అల్లం-పసుపు టీ కిడ్నీ ఆరోగ్యానికి మంచిది. ఈ టీని తాగడం వల్ల యూరిక్ యాసిడ్ తగ్గి కీళ్ల నొప్పులు తగ్గుతాయి.

**గుమ్మడికాయ రసం**

గుమ్మడికాయలో పోషకాలు అధికంగా ఉంటాయి. ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి. అందువల్ల ఇది యూరిక్ యాసిడ్ స్ఫటికాల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

**గిలోయ్ జ్యూస్**


ఇది ఒక సాధారణ ఆయుర్వేద ఔషధం. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ యాంటీఆక్సిడెంట్. ఇది నిర్విషీకరణ యూరిక్ యాసిడ్ నిర్వహణలో సహాయపడుతుంది.

**తేనె-నిమ్మ నీరు**

నిమ్మకాయల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది అదనపు యూరిక్ యాసిడ్‌ను బయటకు పంపే యాంటీ ఆక్సిడెంట్. తేనెలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి మంటను తగ్గించడంలో సహాయపడతాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగడం వల్ల మొత్తం ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

**సెలెరీ రసం**

ఆకుకూరల నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కిడ్నీలు శు భ్రపడతాయి. ఇది యూరిక్ యాసిడ్‌తో సహాయపడే శోథ నిరోధక లక్షణాలను కూడా కలిగి ఉంది. ఈ డ్రింక్స్ యూరిక్ యాసిడ్ స్థాయిలను నియంత్రించడానికి సహాయపడతాయి.



## చెల్లెలితో స్పీకర్ ఆన్ చేసి ఫోన్ సంభాషణ.. ఏకంగా రూ.18 వేల జరిమానా!

మన దేశంలో వాహనాలు, ఊరేగింపుల రణగొణ ధ్వనులు సర్వసాధారణంగా మారిపోయాయి. విసిగించేలా ఉన్న శబ్దాలు వింటూ ఏమీ చేయలేక అనేక మంది మౌనంగానే ఇబ్బంది పడుతుంటారు. శబ్ద కాలుష్యం విషయంలో ప్రభుత్వాలు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే, ప్రజల్లో ఇంకా పూర్తి స్థాయి మార్పు రాకపోవడంతో శబ్దకాలుష్యం తప్పట్లేదు. అయితే, పాశ్చాత్య దేశాలు శబ్ద కాలుష్యం, బహిరంగ ప్రదేశాల్లో ప్రజల నడవడికి సంబంధించి ఎంత నిక్కచ్చిగా ఉంటాయో చెప్పే ఘటన ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది (%ఎఱతీఖుశ్రీ) వామ్మో.. కుంభమేళాకు ఇంత క్రేజా.. సీటు దొరక్క రైలు ఇంజన్‌లోకి ఎక్కేసిన ప్రయాణికులు! ఫ్రాన్స్‌లో ఈ ఘటన వెలుగు చూసింది. డేవిడ్ అనే వ్యక్తి నాంటెస్ రైల్వే స్టేషన్‌లో తన సోదరితో స్పీకర్ ఆన్ చేసి ఫోనులో మాట్లాడం ప్రారంభించారు. ఈ క్రమంలో రైల్వే అధికారి ఒకరు సమీపించి స్పీకర్ ఆన్ చేయకుండా మాట్లాడాలని తెలిపాడు. లేకపోతే జరిమానా విధించాల్సి వస్తుందని హెచ్చరించాడు. ఇది విని డేవిడ్ కాస్త తికమక పడ్డాడు. సదరు అధికారి జోక్ చేస్తున్నాడని అనుకున్నాడు. స్పీకర్ ఆన్ చేసి మాట్లాడంపై కూడా ఆంక్షలు ఉన్నట్టు అతడు గతంలో ఎప్పుడూ వినలేదు. దీంతో, అధికారి హెచ్చరికను లైట్ తీసుకున్నాడు. యథాప్రకారం, తన సోదరితో కాల్ కొనసాగించాడు. ఇది చూసిన అధికారికి కోపం నషాళానికి అంటింది. వెంటనే మరో ఆలోచన లేకుండా డేవిడ్ వద్దకు వచ్చి ఏకంగా 150 యూరోల చలానా విధించాడు. ఆ మేరకు రిసీట్ కూడా ఇచ్చాడు. దీంతో, షాకవ్వడం డేవిడ్ వంతయ్యింది. అయితే, ఈ జరిమాన టైం ప్రకారం చెల్లించకపోవడంతో అది 200 యూరోలకు పెరిగింది. ఇలాగైతే లాభం లేదనుకున్న డేవిడ్ విషయాన్ని కోర్టులో తేల్చుకునేందుకు డిసైడ్ అయ్యాడు. ఈ మేరకు ఓ లాయర్ సాయం కూడా తీసుకున్నాడు. అయితే, స్మార్ట్ వినియోగం పెరిగిన నేపథ్యంలో శబ్ద కాలుష్యానికి సంబంధించి పలు దేశాల్లో నిబంధనలు మారుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. స్పీకర్ ఆన్ చేసి వీడియోలు చూడటం లేదా ఇతరులతో ఫోన్‌లో మాట్లాడటం కొన్ని ప్రాంతాల్లో అస్సలు అనుమతించట్లేదని కొందరు చెబుతున్నారు. మన వ్యక్తిగత విషయాలు బిగ్గరగా మాట్లాడితే శబ్దకాలుష్యంతో

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com